ప్రాచీనాంధ్ర శాసనాలు

(క్రీ. శ. 1100 వరకు)

పాఠ, పదకోశ, సంగ్రహభాషాచరిత్రలతో

డా. బూదరాజు రాధాకృష్ణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాద్
హైదరాబాద్ - 4

విరోధికృత్
శక, 1893
1971

ప్రతులు : 1000
మూల్యం : రు. 20-00

ముద్రణ
బి. వి. ఆర్. బాల్‌రెడ్డి అండ్ కంపెని,
సికింద్రాబాద్

To

the Late M. Somasekhara Sarma

the Doyen of Telugu Historians

అంకితం

కీర్తిశేషులు

చరిత్ర పరిశోధక చక్రవర్తులు

మల్లంపల్లి సోమశేఖరశర్మగారికి

తొలిపలుకు

ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమి పక్షాన కొన్ని సంవత్సరాల క్రిందట సుప్రసిద్ధ పరిశోధకులైన కీ. శే. కుందూరి ఈశ్వరదత్తుగారి శాసనపదకోశము ప్రకటించిన సంగతి అందరికి తెలిసినదే. ఈ సందర్భములో ప్రాచీన శాసనాలను కొన్నింటిని కాలక్రమములో యేరికూర్చి ప్రకటించవలెనని కొందరు విద్వాంసులు అభిప్రాయపడినారు. ఈ అభిప్రాయానికి అనుగుణంగా ప్రస్తుత శాసనాల సంపుటము ప్రకటించడము జరుగుతున్నది. ఇందులో క్రీ. శ. రెండు-పదకొండు శతాబ్దాల మధ్యన అనగా సుమారు తొమ్మిదినూర్ల సంవత్సరాల కాలములోని శాసనాలను మొత్తము రెండునూర్ల ఇరువది తొమ్మిదింటిని యేరికూర్చనైనది. ఇది పరిశోధకులకు ప్రయోజనకారి కాగలదని ఆశింపబడుతున్నది.

ఈ గ్రంథములో చేర్చిన శాసనాలలోని ముఖ్య పదాలకు అర్థవివరణతోపాటు పదప్రయోగ విశేషాలుకూడ యీయనైనది. ఇందులో చాల పదాలు యింతకు పూర్వము నిఘంటువులలో చేరనివిగా ఉన్నవని సంపాదకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పద్ధతిలో శాసనాలను ప్రకటించడము తెలుగులో యిదే ప్రథమ పర్యాయము. ఇందులో చేర్చిన శాసనాలను తెలుగులిపిలోను, రోమను లిపిలోను అచ్చువేయడము జరిగినది. ఈ శాసనాలలో కొన్ని యిప్పటి వరకు ప్రకటితము కాలేదని సంపాదకుల అభిప్రాయము.

ఈ గ్రంథానికి సంపాదకులైన డా. బూదరాజు రాధాకృష్ణ గారు యీ మార్గములో విశేషపరిశ్రమ గావించిన ఉత్తమశ్రేణి విద్వాంసులు. తెలుగు శాసనాలపైన వారు రచించిన పరిశోధనా వ్యాసానికి ఆంధ్ర విశ్వవిద్యాలయము, వారికి డాక్టరేట్ పట్టము యిచ్చినది. ఈ ఉత్తమ సంపుటమును అకాడమి పక్షాన ప్రచురించే

అవకాశము కలిగించిన డా. బూదరాజు రాధాకృష్ణగారికి అకాడమి పక్షాన కృతజ్ఞతలు.

ఈ గ్రంథము చరిత్ర, భాషా రంగములలోనేగాక పురావస్తు రంగములోను పరిశోధన చేయు విద్వాంసులకు ఉపయోగపడగలదని ఆశింపబడుతున్నది. త్వరలోనే పదకొండు పదహారు శతాబ్దాలమధ్య లోని గద్యపద్య శాసనాల సంపుటముకూడ అకాడమి పక్షాన ప్రకటితము కాగలదని తెలుపుటకు సంతోషిస్తున్నాను.

12-11-1971

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

పీఠిక

రమారమి ఒక పుష్కరకాలం కింద ప్రాచీనాంధ్రభాషకు చారిత్రక వ్యాకరణం రచించాలనే సంకల్పంతో సేకరించిన శాసనాలను ఇంతకాలానికి ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీవారి సహాయసహకారాలవల్ల ప్రచురించే అవకాశం కలిగింది. ఈ శాసనాలన్నీ ఒకచోట దొరికేవి కావు; ఒకరు ప్రచురించినవికావు. ఇందులో కొన్ని ఇంతకుముందు ఎవరూ ప్రకటించనివి కూడా.

కేంద్ర ప్రభుత్వ లిపిశాస్త్ర విభాగంవారు ఏటేటా ప్రచురించే నివేదిక లనుబట్టి చూస్తే అసంఖ్యాకమైన తెలుగు శాసనాలు ఇంకా అముద్రితం గానే ఉన్నాయని తెలుస్తుంది. తెలిసి విచారం కలుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు గట్టి చర్యలు తీసుకుంటేతప్ప అవి వెలుగుచూసే అవకాశం ఇప్పట్లో లేదు. అయితే చరిత్ర నిర్మాణానికి ఉపయోగపడే శాసనా లనేకం అచ్చయినాయి. భాషాచరిత్రమీద అభిమానాభినివేశాలున్న విద్వాంసులు కొందరు ప్రాచీనాంధ్రశాసనభాషను పరిశీలిస్తూ తమ చర్చలకు ఆధార మయిన శాసనపాఠాలను ప్రచురించారు. భిన్నవ్యక్తులు భిన్నపాఠభేదా లతో వాటిని ప్రకటించారు. కొందరు కొన్ని శాసనాలను కొన్ని పాఠభేదా లను మాత్రమే పరిశీలించారు. చిలుకూరి నారాయణరావుగారి 'ఆంధ్రభాషా చరిత్ర' కాలంనుంచి కోరాడ మహాదేవశాస్త్రిగారి 'Evolution of Telugu' వరకున్న ముద్రితగ్రంథాల్లో లభించే ప్రాచీనాంధ్ర శాసనాల సంఖ్య పరిమితం. వాటి కాలనిర్ణయం విషయంలో జరిగిన చర్చలన్నిటినీ వారు గమనించలేదు. శబ్దార్థనిర్ణయ విషయంలోను భాషాచరిత్ర నిరూపణం లోను భాషాశాస్త్ర పద్ధతులను పూర్తిగా పాటించటం జరగలేదు. భిన్న పాఠాంతరాలున్న శాసనాలను ప్రతిభావ్యుత్పత్తులున్న విద్వాంసులచేత పరి శీలింపజేసి పాఠనిర్ణయం చేయటం జరగలేదు.

ఇటువంటి అనేక కారణాలవల్ల 1958-60 మధ్యకాలంలో ప్రాచీ నాంధ్రభాషా చారిత్రక వ్యాకరణాన్ని ఆధునిక పద్ధతుల్లో రచించటం ఆరంభించగానే ముడిసరకు పోగుచేసుకొని. కీర్తిశేషులు మల్లంపల్లి సోమ

శేఖరశర్మగారిచేత శాసన ప్రతిబింబాలన్నిటినీ మరోసారి చదివించుకొని, ప్రామాణిక పాఠనిర్ణయ కాలనిర్ణయాదులు చేసుకొన్న తరవాతగాని ముందుకు సాగటానికి వీలులేని పరిస్థితిలో పడ్డాను. ఉదకమండలంలో అముద్రితంగా పడివున్న శాసనప్రతిబింబాలను హెచ్. కె. నరసింహస్వామిగారు, కీర్తిశేషులు కె. హర్షవర్ధనశర్మగారు చదివి ప్రభుత్వంవారి ప్రాథమిక నివేదికలలోని పాఠాలను పరిష్కరించిపెట్టిన తరవాత భాషాచరిత్ర పరిశీలనకు ఉపయోగపడే అముద్రితశాసనభాగాలనుగూడా కొన్ని సేకరించాను. వాటినిగూడా ఇప్పుడు ప్రచురిస్తున్నాను. క్రీ. శ. 1100 వరకున్న శాసనాలు మాత్రమే నా పరిశోధనకు కావలసినవి. వాటినే ఈ గ్రంథంలో చూడగలరు.

ఇందులో 269 పూర్తిశాసనాలుగాని, తెలుగు మాటలున్న శాసనభాగాలుగాని, ఉన్నాయి. అత్యధికభాగం తెలుగులోనే ఉన్న శాసనాలు క్రీ శ. 575కు ముందునాటివి దొరకలేదు. తొట్టతొలి తెలుగు శాసనం క్రీ. శ. 2వ శతాబ్దినాటిది. ఈ 269 లో 217 శిలాశాసనాలు; 52 తామ్రశాసనాలు. వీటిలో మొత్తం 255 శాసనాలను విభిన్నపత్రికలనుంచి గ్రంథాలనుంచి సేకరించాను. ఈ 255 లో 187 శాసనాలు పూర్తిగా తెలుగుభాషలో ఉన్నవి; ఇవి A తరగతివని పరిగణించాను. 68 ఆంధ్రేతర శాసనాలనుంచి తెలుగు పదాలను, పదబంధాలను, చిన్నచిన్న వాక్యాలను సంగ్రహించాను. వీటిలో 60 సంస్కృత శాసనాలు; 7 ప్రాకృత శాసనాలు; 1 కన్నడ శాసనం వీటిని B తరగతి శాసనాలుగా వర్గీకరించాను. మిగిలిన 14 అముద్రితంగా ఉన్న తెలుగు శాసనాలభాగాలు; వీటిని C తరగతిలో చేర్చాను. ఈ కాలానికి చెందిన 200 శాసనాలు ఇంకా అముద్రితంగా ఉన్నాయి. ఆయా తరగతులకు చెందిన శాసనాలను కాలక్రమానుసారంగా ప్రచురిస్తున్నాను. సంగ్రహభాషా చరిత్రలోను, పదపట్టికల్లోను, ఈ సంకేతాలతోనే ఆయా పదాలను సూచిస్తుంటాను మచ్చుకు, A 87.30:892-922 అంటే A తరగతికి చెందిన 87 క్రమసంఖ్యగల శాసనంలోని 30వ పంక్తిలోనని, ఆ శాసనం క్రీస్తుశకం 892-922 ల మధ్యకాలానిదని గుర్తించాలి.

శాసన కాలనిర్ణయం చిక్కుపని. A తరగతి చెందిన 134 శాసనాల్లో[1] కాలసూచన లేదు. చరిత్రాధారాలనుబట్టిగాని, లిపి స్వరూపాన్ని

1. A1-102, 104-110, 112-119, 133, 139, 143, 147, 157, 159, 166, 172-174, 181-185.

బట్టిగాని, కాలనిర్ణయంచేయటం చరిత్రకారులకు పరిపాటి. రాజులను, రాజవంశాలను, చరిత్రాత్మక సంఘటనలను ఆధారం చేసుకొని 83 శాసనాల కాలాన్ని ఇంచుమించుగా నిర్ణయించవలసి వచ్చింది[2]. తాము వేయించిన ఇతరభాషా శాసనాల్లో పేర్కొన్న తమకాలాన్ని ఆధారం చేసుకొని ముగ్గురు వ్యక్తుల తెలుగు శాసనాల కాలనిర్ణయం చేయవలసి వచ్చింది.[3] మిగిలిన 48 శాసనాల విషయంలో లిపి శాస్త్రాధారాలతో భాషాశాస్త్రాధారాలుకూడా సరిపడిన తీరున కాలనిర్ణయం జరిగింది. ఒక శాసనకాలాన్ని నిష్కర్షగా సూచించటం అసాధ్యమయినప్పుడు చరిత్రవేత్తల అభిప్రాయభేదాలను గుర్తించి భేదపరిమితిని నిరూపిస్తూ శాసనాల కాలనిర్దేశం చేయటం జరిగింది. చరిత్రకారులూ లిపివేత్తలూ లిపిభేదాలు నిరూపించటంలోను, వాటినిబట్టి ఉజ్జాయింపుగా కాలనిర్ణయం చేయటంలోనూ చాలావరకు ఏకాభిప్రాయంలో ఉండటంవల్ల నాపని కొంత సుగమమయింది. ఒక శాసనకాలం ఒకటి రెండు దశాబ్దాలు ఇటయినా అటయినా భాషాచరిత్ర నిరూపణ ప్రామాదికంకాదు కాబట్టి యావత్కాలభేదపరిమితినీ సూచించాను. సాధ్యమయిన సందర్భాల్లోకూడా 'Indian Ephimeris'ను సంప్రదించి నిశ్చితకాలం (తిథివారాలతోసహా) నిరూపించే ప్రయత్నం చేయలేదు. ఎందుకంటే ఈకాల నిర్ణయమంతా రమారమి వ్యవహారమే; ఇందువల్ల భాషాచరిత్రకు సంబంధించినంతవరకూ నిర్ణయాల్లో పెద్ద మార్పేమీ రాదు. కేవలం లిపిస్వరూపంమీదనే ఆధారపడి కాలనిర్ణయం చేయవలసి వచ్చినప్పుడు, ఆయా శాసనాల లిపి వాడుకలో ఉన్న కాలానికి చివరి హద్దును మాత్రమే వాటి కాలంగా నిర్ణయించాను. బుహ్లర్ పండితుడు 'Archaic script' అని వర్ణించిన లిపిభేదాన్ని ఇతరులు ఆయన వాడినంత సంయమనంతో వాడినట్లు కనిపించదు.[4] అందువల్ల ఆ లిపిభేదంలోని శాసనాలు ఆయన పేర్కొన్నకాలంకన్నా ఒక శతాబ్దం తరవాతివనిగాని అంగీకరించలేదు. ఏ ఒక్క శాసనాన్నీ భాషాస్వరూపాన్నిబట్టి నిర్దేశించదగని ప్రాచీనకాలంలో ఉన్నట్లు కేవలం లిప్యాధారంమీదనే నిరూపించలేదు.

---

2. A2-9, 11-13, 15, 16, 18, 20-25, 44-46, 48-52, 54-59, 74-90, 92, 94-97, 102, 104-110, 112, 113, 133, 136, 139, 143, 147, 157, 159, 162, 166, 172-174, 181-185.
3. A111, 126, 127.
4. IP, p.84.

30 ముఖ్యశాసనాల విషయంలో పాఠభేదాలు దొరుకుతున్నాయి[5]. లిపి స్వరూపనిర్ణయంలో వచ్చిన అభిప్రాయభేదాలు ఇందుకు ముఖ్యకారణాలయితే ముద్రణ స్ఖాలిత్యాలు దానికి సహాయపడ్డాయి. ఒక్కరే ఒక శాసనాన్ని అనేక పర్యాయాలు ప్రచురించినప్పుడుగాని, అనేకులు భిన్న స్థలాల్లో ఒకే శాసనాన్ని ప్రచురించినప్పుడుగాని ఈ పాఠభేదాలు వచ్చిపడ్డాయి. వాటన్నిటినీ నిరూపిస్తూనే ప్రామాణిక పాఠనిర్ణయం చేసి ఇక్కడ ప్రకటిస్తున్నాను. ప్రచురణ ప్రామాణ్యం, ప్రకాశక ప్రామాణ్యం, సంపాదక (/రచయితృ) ప్రామాణ్యం ఉత్తరోత్తర బలీయంగా భావించి ప్రధాన పాఠనిర్ణయం చేయటంలో నాకు సమస్త సహాయసహకారాలూ అందిచ్చినవారు మల్లంపల్లి సోమశేఖరశర్మగారు. చారిత్రక సాహిత్యక ప్రాధాన్యమున్న 6 శాసనాల విషయంలో[6] ఈ పరిష్కరణ వ్యవహారం కష్టసాధ్య మయింది.

క్రీస్తుశకం ప్రథమసహస్రాబ్దంలోని ప్రతిశతాబ్దికీ చెందిన భాషా విశేషాలు ఈ శాసనాలద్వారా సమంగా లభించటంలేదు. 5వ శతాబ్ది చరమపాదంవరకూ B తరగతి శాసనాల్లో దొరికే వ్యక్తినామ స్థలనామాలే ప్రధానాధారాలు. C తరగతి శాసనాలద్వారా లభించే భాష మొత్తంలోని కొద్దిభాగమే ఇప్పుడు ప్రచురితమౌతున్నది; అయితే ఈ కించిద్భాగమూ భాషాచరిత్రకు ఎంతో తోడ్పడే మాధ్యమికరూపాలను సంతరిస్తున్నది. 7-10 శతాబ్దాల మధ్యకాల శాసనాల సంఖ్య అనిశ్చితంగా ఉంది ఆనాటి సాంఘిక రాజకీయ సంక్షోభాలు కారణంగా శతాబ్దానుసారంగా శాసనాల సంఖ్య పెరగలేదు. 1022 తరవాతి శాసనాలసంఖ్య మొత్తం శాసనాల సంఖ్యలో ఎక్కువభాగం.

ప్రచురిస్తున్న శాసనాల్లో అన్ని ప్రాంతాలకూ మండలాలకూ శాసన సంఖ్యనుబట్టి సమప్రాధాన్యం లేదు. రాజకీయ సరిహద్దుల్లో వస్తున్న, వచ్చిన మార్పులవల్ల కొన్ని సందర్భాల్లో శాసనస్థల నిర్ణయంకూడా దుర్ఘట మవుతున్నది. ప్రస్తుత రాజకీయ విభాగాల ప్రకారం చెప్తే, రాయలసీమలో దొరికిన ప్రచురిత శాసనాల సంఖ్య 74; గోదావరిదక్షిణతీరాంధ్ర దేశంలో దొరికినవి 93; గోదావర్యుత్తర ప్రాంతంలో లభించినవి 62; తెలం

5. A3, 12, 16, 19, 23, 44, 46, 48, 49, 51, 80-82, 85, 86, 88, 89, 118, 123, 136, 139, 144; B4, 11, 22, 32, 45, 53, 63, 66.
6. A 80-82, 86, 88, 89.

గాణానుంచి దొరికినవి 4 మాత్రమే. 15 శాసనాలు దొరికిన ఉత్తర ప్రాంతం ప్రస్తుతం ఒరిస్సారాష్ట్రభాగం. ప్రస్తుత మధ్యప్రదేశ భాగమయిన బస్తర్ నుంచి లభ్యపడ్డవి 5 శాసనాలు. మరి 15 శాసనాలు దొరికిన స్థలం స్పష్టంగా తెలేదు. ఒకటి అలహాబాద్ శాసనం.

ఈ శాసనాలద్వారా దొరికే భాషాసామగ్రిమీద ఆధారపడి మాండలిక స్వరూపనిర్ణయం చేయటంకూడా ఎల్లప్పుడూ సాధ్యపడదు. 7వ శతాబ్దివరకూ అవిచ్ఛిన్నంగా అన్ని శతాబ్దాల్లోనూ దొరికిన శాసనాలు గుంటూరు జిల్లావే. 7, 8 శతాబ్దాలకూ, మళ్లీ 10 వ శతాబ్దానికీ చెందిన భాషాసామగ్రి విషయంలో మాత్రమే మాండలిక భేదపరిశీలన సాధ్యం.

A తరగతిః చెందిన శాసనాల్లోని భాష నూటికి తొంభై పాళ్లు తెలుగే గాని కొన్ని ప్రత్యేకతలు లేకపోలేదు.[7] ఈ తరగతికి చెందిన 13 శాసనాల చివర సంస్కృతంలో శాపోక్తులున్నాయి. వాటిని ప్రచురించుటం లేదు. మరో 10 శాసనాలు[8] 3నుంచి 6పంక్తులదాకా సంస్కృత వాక్యాలతో ఆరంభమయినాయి. A78లోని తెలుగుపాఠం మధ్య ప్రాచీనకన్నడవాక్యాలున్నాయి. A56 ప్రధాన భాగమూ A175 శాసనకర్తృత్వవిషయమూ A73 మొత్తం పాఠమూ సంస్కృత పదబంధాలతో కలిసి మణిప్రవాళశైలిలో ఉన్నాయి. A59, 102, 121ల మధ్యభాగంలో చిన్న సంస్కృతపదబంధాలు కనిపిస్తాయి. ఈ తరగతికి చెందిన అనేకశాసనాల్లో లేఖకనామాదులను సూచించే సంస్కృతవాక్యమో పదబంధమో కనిపిస్తుంది సంస్కృతకర్ణాట వాక్యాలను ప్రచురణలో వదిలివేశాను. Bతరగతికి చెందిన 12 శాసనాల్లో[9] సంస్కృతవాక్యాల మధ్య తెలుగు పదబంధాలు కనిపిస్తాయి. ఈ తరగతికే చెందిన మరో 6శాసనాల్లో[10] తెలుగు వాక్యాలే దొరుకుతున్నాయి. వీటిని మాత్రం ప్రచురిస్తున్నాను. పై విధంగానే C8, 9 శాసనాల్లో సంస్కృత కర్ణాటవాక్యాల మధ్య తెలుగు వాక్యాలున్నాయి. వీటిని కూడా ప్రచురిస్తున్నాను.

ఈ శాసనాల్లో అత్యధిక సంఖ్యాకాలు దానధర్మాలను వివరిస్తూ వచనంలో ఉన్నవే. విషయబోధ కూడా గతానుగతిక మార్గంలోనే ఉంది.

---

7. A 22, 24, 48, 109, 118, 119, 120, 123, 130, 131, 134, 148.
8. A 80, 126, 127, 135, 136, 139, 140, 144, 148, 149.
9. B 14, 28, 38, 42, 43, 47, 51, 53, 59-61, 67, 68.
10. B 32, 44, 45, 54, 64, 68.

బిరుద గద్యాలు కొన్నింటిలో కర్ణాటమిశ్రితసంస్కృతం ఉంది. కొన్నింటిలో ధర్మ పాఠులను గూడా పేర్కొన్నారు. వీటిలోని భాష సాధారణంగా వ్యావహారికం. కొన్ని మాత్రం 7వ శతాబ్దినుంచీ గ్రాంథికధోరణిలోనే రాసినవి దొరుకుతున్నాయి. కొరవిశాసనం రచనాపద్ధతిలో నన్నయ వచన రచనకు దీటుగా ఉంటుంది. 6 శాసనాలు మాత్రం[11] పద్యరచనలు; అంటే 'వృత్తగంధి' వచనాలను నేను లెక్కలోకి తీసుకోవటం లేదన్నమాట. ఈ పద్యశాసనాలు లిపిముఖంగా గుర్తించరాని అర్థానుస్వారాన్ని పునరుద్ధరించటానికి ఎంతో ఉపయోగపడతాయి. దానికి ప్రత్యేక విపిసంకేతం లేనందువల్ల ఛందస్సే శరణ్యమవుతున్నది.

ఈ ప్రచురితశాసనా లన్నిటిలోనూ నా దృష్టిలో రెండు విలక్షణమైనవి. వాటిలో మొదటిది ఇంతవరకు అముద్రితంగా ఉన్న రండుబల్లి తామ్రశాసనం (C5); రెండోది కలకడ శిలాశాసనం (A112). శ్రీనాథుడి తాతగారి ఊరని వారిధితటంలో ఉండాలని కొమర్రాజు లక్ష్మణ రావు పంతులు గారు వ్యయప్రయాసలు పడి వెతికించిన 'కల్పట్టనము' C5లో 27వ పంక్తిలో కనిపిస్తుంది. ఈ తామ్రశాసనం గుంటూరు జిల్లా బాపట్ల తాలూకాలోని రండుబల్లిలో దొరికింది. శాసనకాలం క్రీ. శ. 764-99. సాహిత్య చరిత్రకారులకు ఇది అమూల్యమైన విషయం. రెండో శాసనం చిత్తూరు జిల్లా వాయల్పాడు తాలూకాలోది. క్రీ. శ. 972 నాటిది. దాని 13-15 పంక్తుల్లో మనుస్మృతిలో చెప్పిన వ్యభిచార విషయిక శిక్షాస్మృతి స్మరణకు తేబడింది. సాంఘిక చరిత్రకారులకు ఇది వెలలేని విషయం.

A తరగతికి చెందిన 187 శాసనాల్లోనూ రెండు తప్ప మిగిలినవి ఏదో ఒకరకం తెలుగులిపిలోనే ఉన్నాయి. A1 'బ్రాహ్మి' లిపిలోను, A 85లోని తొలిపంక్తులు బ్రాహ్మి జాతికి చెందిన 'దేవనాగరి' లిపిలోను ఉన్నాయి. A1 లోని బ్రాహ్మినే 'ద్రావిడీ/డామిళీ' లిపి అంటారు. ఇది బ్రాహ్మిలిపి మూలరూపం నుంచి క్రీ. పూ. 5వ శతాబ్దంలో వేరుపడ్డ భట్టిప్రోలు శాఖకు చెందింది. [12] బ్రాహ్మి లిపి అత్యంత ప్రాచీనమైన ఉత్తర సెమెటిక్ వర్ణమాల నుంచి ఏర్పడి, రమారమి క్రీ. పూ. 9-10 శతాబ్దాల మధ్యకాలంలోనో అంతకుముందో భారతదేశంలో వాడుకలోకి వచ్చిందని

11. A 81, 82, 88, 89, 136, 144.
12. జి. బుహ్లర్, IP, p. 16.

బుహ్లర్ విశ్వాసం[13]. ప్రాచీన భారతీయ వ్యాకర్తలు ఈ విభేదాన్ని క్రీ.పూ. 500 ప్రాంతాల్లో సంస్కరించారని, ఈ సంస్కృత రూపంలోనే ఇది క్రీ. పూ. 3వ శతాబ్దినాటి అశోకశాసనాల్లో ఉపయుక్తమయిందని, లిపిశాస్త్రజ్ఞులంటారు.[14] ఈ లిపిభేదమే క్రీ. పూ. 350 ప్రాంతాల నుంచి క్రీ. పూ. 200 ప్రాంతాల వరకు కృష్ణానదికి రెండు వైపులా వాడుకలో ఉండివుంటుందని విశ్వసిస్తున్నారు.[15] అయితే బర్నెల్ మాత్రం ఈ లిపి క్రీ. శ. 4వ శతాబ్ది వరకూ వాడుకలోఉందని వాదిస్తాడు.[16] బర్నెల్ 'వేంగీ చాళుక్య లిపి' అనీ, ఇతరులు 'తెలుగు-కన్నడ లిపి'అనీ, వ్యవహరించే లిపిభేదం పై లిపి నుంచే ఏర్పడ్డది.[17] బుహ్లర్ మతంలో ఈ లిపికి గణనీయ భేదంగల శాఖలు మూడున్నాయి : (1) సుమారు క్రీ. శ. 578-668లకు మధ్యకాలంలోనో అంతకింకా ముందో వాడుకలో ఉన్న 'ప్రాచీన లిపి భేదం' (archaic variety) మొదటి శాఖకు చెందింది. (2) తూర్పు చాళుక్యుల తామ్ర శాసనాల్లో మాత్రమే కనిపించే 'మాధ్యమికలిపి' (Middle variety) రెండోది. దీన్ని బర్నెల్ 'చాళుక్య లిపి' అనేవాడు. క్రీ. శ. 650-950లకు మధ్య కాలంలో ఇది వ్యవహారంలో ఉండేది. (3) బర్నెల్ 'సంధికాలలిపి' (the transitional script) అని, ఫ్లీట్ 'ప్రాచీన తెలుగు-కన్నడ లిపి' (the old Telugu-Kannada script) అని, వ్యవహరించింది మూడోది. ఇది ఇంచుమించు క్రీ. శ. 1000 నుంచి 1300 వరకు వాడుకలో ఉంది.[18] ఈ లిపిభేదం క్రీ. శ. 1200 నాటికే వ్యవహారదూర మయిందని కొమర్రాజు లక్ష్మణరావుగారు వాదిస్తుండగా, క్రీ. శ. 8, 9, 10 శతాబ్దాల్లోనే ఇది వాడుకలో ఉండేదని బుహ్లర్ భావిస్తున్నాడు.[19] తెలుగు-కన్నడ లిపులు క్రీ. శ. 1300 ప్రాంతంలో వేరుపడ్డాయంటారుగాని, అల్-బీరూనీ

---

13. అదే, పే. 24-25, 33-34; I.J. Gelb, SW, pp. 187 and 201.
14. బుహ్లర్, IP, p. 34. 15. అదే, పే. 47, 49, ముఖ్యంగా 57.
16. A.C.Burnell, ESIP, p.12. 17. అదే, పే.14; G. Buhler, IP, p.81
18. G. Buhler, IP, p. 81-87 and A.C. Burnell, ESIP, p. 25.
19. ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము 1.374, 377; G. Buhler, IP, p. 92.

క్రీ. శ. 1030 నాటికే ఈ రెండు లిపులూ భేదించినట్లు గుర్తించాడు.[20]

ప్రస్తుత గ్రంథంలోని శాసనాల్లో తెలుగు-కన్నడ సాధారణలిపిలోని మొదటి రెండు విభాగాలే తటస్థపడ్డాయి. 'వేంగీ చాళుక్య లిపి' లోని నాలుగు శాసనాలూ (A17, 18, 25, 36) క్రీ. శ. 7వ శతాబ్దినాటివనే నిర్ణయం. వీటిని కింద నుంచి పైకి చెక్కేరు. 'ప్రాచీనలిపి' లోని పదకొండు శాసనాలనూ (A 62-64, 66-73) క్రీ. శ. 8వ శతాబ్దివనే భావించాను. "పూర్వకాలలిపి' (ancient script)లో ఉన్నవని పురావస్తుశాఖవారి నివేదికలు పేర్కొన్న ఆరు వైదుంబ శాసనాలనూ (A 92-94,98,100,101) క్రీ.శ. 9/10 శతాబ్దాలవని గుర్తించాను. అంటే అవి ఈ రెండు శతాబ్దాల్లో ఎప్పటివయినా కావచ్చు. 'ప్రాఙ్నన్నయ' కాలానివని చెప్పే మూడు శాసనాలనూ (A 116-118) క్రీ. శ. 10వ శతాబ్దానివిగా పరిగణించాను.

భారతీయ శాసనాల్లో మొట్టమొదటి సారిగా శాసనకాలాన్ని అంకెలలో పేర్కొనటం క్రీ. శ. 8వ శతాబ్దానికి చెందిన శ్రీకాకుళ శాసనంలోనే జరిగింది.[21] ప్రచురిత శాసనాల్లో A 11 లోనే శకసంవత్సరం మినహా తక్కిన వివరాలన్నీ మొదట దొరికేయి. ఇది క్రీ. శ. 600-50 నాటిది. క్రీ.శ. 914 నాటి A103 శాసనంలో కాలం స్పష్టంగానే ఉందిగాని 'శక' శబ్దం మటుకు లేదు. అన్ని వివరాలూ స్పష్టంగా ఉన్న మొదటి తెలుగు శాసనం క్రీ. శ. 972 నాటి A 111. అంకెలకు బదులు మాట లుపయోగించి కాల నిరూపణ చేయటం క్రీ. శ. 815 నుంచి మాత్రమే మనదేశంలో వాడుకలోకి వచ్చింది.[22] ఇటువంటి తెలుగు శాసనాల్లో మొట్టమొదటిది క్రీ. శ.

---

20. A.C. Burnell, ESIP, p.25, f.n. 4. తెలుగు లిపి పరిణామక్రమం తెలుసుకోవటానికి మరికొన్ని ఆధారగ్రంథాలు: (i) గంటి జోగిసోమయాజి, ఆంధ్రభాషా వికాసము (1948), పే. 257-60; (ii) C. Sivaramamurti, IESIS, pp. 42-54 and 150-54 (iii) కొమర్రాజు వేంకటలక్ష్మణరావు, 'అక్షరములు', ఆంధ్రవిజ్ఞానసర్వస్వము, 1.334-97; (iv) మల్లంపల్లి సోమశేఖరశర్మ, విజ్ఞానసర్వస్వము (తెలుగు భాషా సమితి), 3.1056-60; (v) వేటూరి ప్రభాకరశాస్త్రి, తెలుఁగు మెఱుఁగులు, పే. 93-100; (vi) తిరుమల రామచంద్ర, మనలిపి పుట్టు పూర్వోత్తరాలు, పే. 97-160, మొదలైనవి.

21. G. Buhler, IP, p. 105

22. Ibid; p. 106.

1006 నాటి A119 కాల సంఖ్యా సూచనకు సాంకేతిక శబ్దాలు వాడిన తొలి తెలుగు శాసనం క్రీ శ. 1075-76 నాటి A 144.

శాసనాల్లోని పాఠభేదాలకు రెండు ముఖ్య కారణాలు: మొదటిది భిన్న వర్ణాల రూప సాదృశ్యం; లిపికారుల, లేఖకుల, శిల్పుల లేఖనపద్ధతులే గాక నిర్లక్ష్యభావం కూడా రెండోది. థకార ఉకారాలకుగల పోలిక అనేకాప పాఠాలకు దారి తీసింది. క్రీ. శ. 1200 వరకు డకారశకారాలకు ఇంచుమించు ఒకేవిధంగా ఉండే లిపిసంకేతం ఉండేది.[23] దడలు, ఉ అలు, ఇటువంటి ఇబ్బందులు పెట్టేవే. క్రీ. శ. 17వ శతాబ్ది వరకూ శాసనలిపిలో ఎకార, ఒకారాల హ్రస్వదీర్ఘతలు స్పష్టంగా సూచితం కాలేదు.[24] ఈ, ఊ, లు తప్ప తక్కిన అచ్చుల దీర్ఘత్వాన్ని సాధారణంగా గుర్తించేవారు కారు.[25] జాగ్రత్తగా చూస్తే ఈ, ఊ, ల విషయం కూడా అంతలోనే ఉంది. ద్విరుక్త హల్లులకు బదులు అద్విరుక్తాలు రాయటం, మహాప్రాణాలకు ముందున్న అల్ప ప్రాణాలను వదిలివేయటం. సర్వసామాన్యంగా ఉండేది[26]. అనుస్వార రేఫల తరవాతి స్పర్శవర్ణాలను ద్విత్వంగా రాయటం సర్వత్రా లేదుకాని ఎక్కువగానే ఉండేది. [27] అనుస్వార విషయం విశిష్టమయింది, చేర శాసనాల్లో పంక్తిమీద, చాళుక్య శాసనాల్లో సహపంక్తిలో, అనుస్వార చిహ్నమైన బిందువును (.) ఉంచేవారని బర్నెల్ గమనించాడు. [28] అరసున్నకు ప్రత్యేకమైన చిహ్నం లేదు. మొదట మొదట బిందువును తరవాతి అక్షరానికి పైన కుడివైపునో ఎడమ వైపునో ఉంచేవారు. ఆ 'చుక్క' కాలక్రమాన 'సున్న' (o)గా మారింది. నన్నయకాలంలో ఈ సున్నను పంక్తిమీద అక్షరానికి కుడివైపున రాశేవారు. నన్నయ సమ

---

23. A. C. Burnell, ESIP, p. 28.

24. కొమర్రాజు లక్ష్మణరావు, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము, 1-378; తిరుమల రామచంద్ర, మన లిపి పుట్టుపూర్వోత్తరాలు, పే. 131, 132, 135; A. C. Burnell, ESIP, p. 30.

25. G. Buhler, IP, p. 48; తిరుమల రామచంద్ర, మన లిపి పుట్టు పూర్వోత్తరాలు, పై పేజీలు.

26. G. Buhler, IP, p, 48.

27. అనుస్వారం మీది ద్విత్వాల విషయం: మన లిపి పుట్టు పూర్వోత్తరాలు, పే. 138-40; రేఫ తరవాతి ద్విత్వాల విషయం : HGOK, p. 12, f. n. 31.

28. ESIP, P. 30; MLPP. pp. 137-142; IP, pp. 48 and 88.

కాలంలోని కొన్ని శాసనాల్లోనూ తరవాతి కాలంలోనూ 'సున్న' తక్కిన అక్షరాలతోపాటు సపంక్తిలోనే కనిపిస్తుంది. క్రీ. శ. 2వ శతాబ్దినాటి ప్రాకృత శాసనాల్లో కూడా అనుస్వార చిహ్నాన్ని వదిలివేయటం సాధారణంగా ఉండేది.[29] అనునాసిక వర్ణాలకు బదులుగా రాసే 'సున్న' సరిగా కనిపించనందువల్ల గాని, ఒక్కొక్కప్పుడు శాసనఫలకంమీది ఏ గుంటనో నొక్కునో అనుస్వారచిహ్నమని భ్రమించినందువల్లగాని, అపపాఠాలు అనేకంగా సంభవించి భాషాధ్యయనంలో చిక్కులు తెచ్చిపెడుతుంటాయి[30]. అనుస్వారచిహ్నాన్ని వర్గానునాసికాలకు ప్రత్యామ్నాయంగా వాడుతున్నందువల్ల తెలుగులో ఈ చిక్కులు మరీ ఎక్కువ.

ఱ. ళ, ఴ, న్ఱ-అనే అక్షరాలు ఈ శాసనాల్లో చాలా ప్రాచీనకాలం నుంచీ లభ్యపడుతున్నాయి. ఱకార చిహ్నం మొట్టమొదటి సారిగా క్రీ. శ. 5(6 నాటి B13లో కనిపిస్తుంది. [31] ళకార చిహ్నం మొదటిసారిగా క్రీ.శ. 426 నాటి B9లో కనిపిస్తుందిగాని ఆ శబ్దవ్యుత్పత్తి ఇప్పటికి తెలేదు. శకట రేఫ క్రీ. శ. 395-410 నాటి B8లో మొదటిసారిగా 'అఴుతోఱె' అనే స్థల నామంలో కనిపిస్తుంది. 'న్ఱ' అనే సంయుక్త వర్ణానికి ప్రత్యేక చిహ్నం ఉండేది. రూపంలో ఇది థకార చిహ్నాన్ని పోలి వుండేది. విభిన్న విద్వాంసులు ఈ చిహ్నానికి భిన్నకాలాల్లో భిన్న స్థలాల్లో భిన్న విధాల విలువ లిచ్చారు. దీనికున్న ప్రత్యేకత ఎప్పుడూ నకారంతో కలిసి సంయుక్త హల్రూపంలో ద్వితీయవర్ణంగా మాత్రమే కనిపించటం. ఈ చిహ్నం క్రీ.శ. అయిదో శతాబ్దంనాటి B 12 లో మొట్టమొదటిసారి కనిపిస్తుంది[32]. ఇటీవల ఒకే ఒక శాసనంలో ఇది ణకారంతో కలిసి ప్రయుక్తమయినట్లు నిదర్శన లభించింది. [33]

---

29. చూ.పై.
30. J. Ph. Vogel as quoted by M. A. Mehendale, HGIP, p. 107.
31. C. Sivaramamurthi, IESIS, p. 151; తిరుమల రామచంద్ర, మన లిపి పుట్టు పూర్వోత్తరాలు, పే. 104; మల్లంపల్లి సోమశేఖరశర్మ, విజ్ఞానసర్వస్వము, 3.1057.
32. కోరాడ రామకృష్ణయ్య, JVOI, 12.18-20; 110-111.
33. A58 శాసనపాఠం చూడండి.

ప్రచురిత శాసనాల్లో ౠ, ౡ, ఋూ అనే అచ్చుల ప్రాథమిక చిహ్నాలు గాని, ద్వితీయ రూపాలుగాని లేనేలేవు. ఐ, ఔ-ల ప్రాథమిక చిహ్నాలు కూడా కనిపించవు. జ్ఞ కార చిహ్నంకూడా ఈ శాసనాల్లో కనిపించదు.

రేఫ మీది స్పర్శవర్ణాలను ద్విరుక్తం చేయటం సంస్కృత లేఖన సంప్రదాయం నుంచి ఎరువుగా వచ్చింది. క్రీ. శ. 7వ శతాబ్దంనుంచీ తత్సమతద్భవాలతోబాటు దేశ్య శబ్దాలను కూడా ఈవిధంగానే రాశేవారు. ఈ ఆచారం క్రీ. శ. 11వ శతాబ్దం నుంచి తత్సమ శబ్దాల విషయంలో తగ్గుతూ వస్తే దేశ్యాల విషయంలో స్థిరపడిపోయింది. బిందువుమీది పరుషసరళాలను ద్విరుక్తం చేసి రాసే ఆచారం క్రీ. శ. 9/10 శతాబ్దాల నుంచి మాత్రమే ఆరంభమయింది. ఈ శాసనాల్లో అద్విరుక్తంగా ఉన్న సందర్భాలు 347 కాగా ద్విరుక్తమైన సమయాలు 36 మాత్రమే. అంటే ఈ సంప్రదాయం క్రీ. శ. 1100 నాటికి ప్రాచుర్యంలోకి రాలేదన్నమాట.

ఈ గ్రంథంలో సాంఘిక రాజకీయ చరిత్రలకు భాషాచరిత్రకు ఇచ్చినంత ప్రాముఖ్యం ఇవ్వలేదు. ఆ యా శాసన పాఠాలకిందనే వాటి కాల నిర్ణయానికి తోడ్పడ్డ చారిత్రకాధారాలను, విద్వాంసుల చర్చలకు సూచనలను, పాఠభేదాలను ఇచ్చాను. ఆంగ్ల లిపితో పరిచయంలేని విద్వాంసులకుగాని, తెలుగులిపి పరిచయం అంతగాలేని ఆంధ్రేతర పండితులకుగాని, ఇబ్బంది లేకుండా ఉభయలిపుల్లోనూ శాసనపాఠాల నిచ్చాను. అయితే పాఠభేదాలను గ్రంథవిస్తరభీతివల్ల ఆంగ్లంలో మాత్రమే పాదదీపికల్లో నిర్దేశించాను. ఆ యా తరగతులకు చెందిన శాసనాలను కాలక్రమానుసారంగా ప్రచురించిన తరవాత శాసనగత పదప్రయోగ పట్టికను ఆంధ్రాంగ్ల భాషాలిపులు రెంటిలోనూ ఇచ్చివున్నాను. ఆ యా శబ్దాల వ్యాకరణ స్వరూప నిర్దేశాన్ని, సజాతీయభాషా పదాలను, పునర్నిర్మిత రూపాలతో సహా వ్యుత్పత్తులను, ముద్రణ సౌకర్యంకోసం రోమన్ లిపిలో, ఆంగ్ల భాషలో మాత్రమే ఇవ్వగలిగేను. గ్రంథవిస్తృతిని సంక్షేపించటంకోసం ప్రధానమని భావించిన ఇతరభాషా పదాలను, ముఖ్యమనుకొన్న పండితాభిప్రాయాలను మాత్రమే పేర్కొని వివరాలకోసం 'Dravidian Etymological Dictionary' వంటి మహాగ్రంథాల్లోని ఆయా ఆరోపాల సంఖ్యనుగాని, ముఖ్యచర్చలకు సంబంధించిన వివరాల సూచనగాని, సందర్భాన్నిబట్టి సంతరించాను. ఇక ఈ శాసన భాషాధ్యయనంవల్ల తెలిసే ముఖ్యవిశేషాలను

ఆంధ్రాంగ్లభాషల్లో ప్రత్యేకవ్యాసరూపంలో సంగ్రహంగా వివరించాను. ఈ వ్యాసాలు ప్రాచీనాంధ్రభాషా చారిత్రక వ్యాకరణానికి సంక్షిప్తరూపాలు; నా పరిశోధన వ్యాసంలోని ప్రధానభాగాలు.

ఈ శాసన సేకరణలో, పాఠ పరిష్కరణల్లో అమూల్యమైన సహాయ సంపదలిచ్చిన చరిత్ర పరిశోధక చక్రవర్తి కీర్తిశేషులు మల్లంపల్లి సోమశేఖర శర్మగారికి ఈ గ్రంథాన్ని అంకితం చేయటంకన్నా నేను చేయగలిగింది లేదు. వారికి అమరత్వం సిద్ధించుగాక.

శాసన సంపాదన సమయంలో నాకు అనేకవిధాల తోడ్పడ్డ పెద్ద అందరికీ నా కృతజ్ఞతలు. కీర్తిశేషులు ముట్నూరి వేంకట రామయ్యగారు, కొల్లూరి హర్షవర్ధనశర్మగారు, శ్రీయుతులు డి. సి. సర్కార్, హెచ్. కె. నరసింహస్వామిగారలకు నేనెంతో రుణపడివున్నాను. పరిశోధన సమయంలో కొంతకాలానికి ఉపకారవేతన మిచ్చిన భారత ప్రభుత్వానికి, గ్రంథాలయ సౌకర్యాలు కల్పించిన అబ్బూరి రామకృష్ణరావు, అడుసుమిల్లి శ్రీనివాసరావుపంతులుగారలకు నా ప్రత్యేక కృతజ్ఞతలు. పరిశోధన వ్యాసంగంలో తోడ్పడ్డ ఆచార్యులు గంటి జోగిసోమయాజి, భద్రిరాజు కృష్ణమూర్తి, నిడుదవోలు వేంకటరావు, టి. మహాలింగంగార్లను విస్మరించలేను. పరిశోధనావకాశం కలిగించిన ఆంధ్ర విశ్వకళాపరిషదధికారులకు, చీరాల వి. ఆర్. ఎస్. అండ్ వై. ఆర్. ఎన్. కళాశాధికారులకు, నా కృతజ్ఞతలు.

ప్రచురణభాగ్యంలేని పరిశోధన నిష్ప్రయోజనకరం. నా ప్రయాసను గుర్తించి ఈ గ్రంథాన్ని ముద్రించటానికి అంగీకరించిన ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ పాలకవర్గంవారికీ, విశేషించి విద్వజ్జన పరిశ్రమను ఆదరించే తత్కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారికీ, నేనెంతో రుణపడివున్నాను.

రెండు భాషల్లో రెండు లిపుల్లో అనేక ప్రత్యేకచిహ్నాలతో ముద్రించటం ఎంత కష్టసాధ్యమో అనుభవైకవేద్యం. ఈ గ్రంథముద్రణ క్లేశదాయకమైనా నీటుగా చేసిన బి.వి.ఆర్. బాలిరెడ్డి అండ్ కంపెనీ (సికిందరాబాద్) వారికి నా కృతజ్ఞతలు.

బూదరాజు రాధాకృష్ణ.

విషయసూచిక (CONTENTS)

తొలిపలుకు	శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు	i
పీఠిక		iii
INTRODUCTION		xv
ఉపయుక్తరచనలు (BIBLIOGRAPHY)		xxv
సంకేతవివరణం (ABBREVIATIONS)		xxxv
లిప్యంతరణం (TRANSLITERATION)		xl
సంగ్రహభాషాచరిత్ర		xli
A BRIEF HISTORY OF THE LANGUAGE		lxxvi
శాసనపాఠాలు (TEXTS OF INSCRIPTIONS)		
ఒకటో రకం (A-SERIES)		1
రెండో రకం (B-SERIES)		167
మూడో రకం (C-SERIES)		193
పదపట్టిక (INDEX VERBORUM)		205

INTRODUCTION

The inscriptional material collected nearly more than twelve years ago with a view to prepare a historical grammar for early Telugu is being published now after a long time thanks to the help and assistance rendered by the Andhra Pradesh Sahitya Akademi. The inscriptions are not available from any one source; they are not published by any one person herebefore. Some of these are still unpublished.

One will come to know that there are still many Telugu inscriptions which will have to be published if only he peruses through the Annual Reports of the Epigraphy Department of the Govt. of India. The situation saddens us. There is no hope that they will ever be published unless the Government of Andhra Pradesh take necessary steps to bring them into light. But the number of inscriptions already published will be adequate to prepare a history of the language. Several scholars interested in the early Telugu history have published the texts of inscriptions in support of their arguments. Different scholars published them with different text versions. Some studied some inscriptions and a few text versions. The number of inscriptions available through published sources dating from the 'Andhra bhāṣā caritra' of C.Narayana Rao till 'the Evolution of Telugu' by K. Mahadeva Sastry are limited. They have not taken into account all the discussions concerning the dating of the inscriptions. They have not strictly followed the modern linguistic methodology while studying the etymologies of the various inscriptional words and while accounting for the history of early Telugu. They have not resolved the various text versions of some important inscriptions by getting them examined by competent historians and epigraphists.

Owing to these and many other reasons, I could not straight away proceed on my work during 1958–60 until after I collected the material once again from both the published and unpublished sources and got the texts examined by the late M. Somasekhara Sarma with the aid of impressions and facsimilies and finalised the text versions and dates of the inscriptions. I collected the texts of a few unpublished inscriptions available

with the Government Epigraphist, Ootacamund, and got them reread from the impressions by H. K. Narasimhaswamy and the late K. Harshavardhana Sarma. They are also published now. I needed inscriptions upto 1100 A.D. for my research and they are now published here.

There are 269 complete Telugu inscriptions or portions of inscriptions with Telugu words in this work. Complete Telugu inscriptions which are datable earlter than 575 A.D. are not available. The very first inscription is assigned the 2nd cent. A.D. 217 out of the 269 are rock- edicts and the remaining 52 Copper-plate grants. A total of 255 inscriptions are gathered from various books and periodicals. Of them, 187 are complete Telugu inscriptions. They are classed as A-series. Telugu words, phrases and short sentences are gathered from 68 non-Telugu inscriptions of which 60 are Sanskrit inscriptions, 7 Prakrit inscriptions and 1 Kannaḍa one. These are classed as B-Series. The remaining 14 contain portions of unpublished Telugu inscriptions which are grouped as C-Series. There are still nearly 200Telugu inscriptions of the period which remain unpublished. The inscriptions of the three series are arranged and published separately in chronological order. Words are referred to in the brief history of the language and in the index verborum by a formula. To illustrate, A87.30:892–922 means that the term referred to is found in line 30 of the inscription no.87 of the A-Series whose chronological range is from 892 A.D. to 922 A.D.

Dating of inscriptions is a difficult job. In as many as 134 inscriptions of the A-series[1], dates of grants are not mentioned within the texts. But it is a common practice among the editors to discuss and fix the date of a grant on historical and paleographical grounds. 83 inscriptions of the A-series[2] have thus been assigned approximate dates on the basis of the names of kings, personalities, dynasties, historical events, etc. occurring in them. 3 more inscriptions in this series[3] are assigned dates from the evidence occurring in certain other grants by the same donors written in Sanskrit and Kannaḍa. The remaining 48

1. A1-102, 104-110, 112-119, 133, 139, 143, 147, 157, 159, 166, 172-174 and 181-185.
2. A2-9, 11–13, 15, 16, 18, 20-25, 44-46, 48-52, 54-59, 74-90, 92, 94-97, 102, 104-110, 112, 113, 133, 136, 139, 143, 147, 157, 159, 162, 166, 172-174 and 181-185.
3. A111, 126, 127.

inscriptions are dated on paleographic grounds, supported by linguistic considerations. Historians and epigraphists are nearly unanimous in naming 'the variety of script' employed in an inscription and also in broadly assigning a date to it. Nevertheless, differences of opinion regarding the dates of certain inscriptions occur because of disagreement in the interpretation of history. Care has been taken here to record the whole range difference among contemporary historians in dating a given of inscription. No attempt has been made here to consult "Indian Ephemeris" to fix up the *exact* dates (even in cases where it is possible to do so) because most of the dates are only approximate and they do not affect our conclusions. While dating the inscriptions on paleographic grounds alone, care is taken to assign them to the latest period of time to which the particular variety of script employed therein belonged. Inscriptions in '*archaic*' script are assigned to a period later by a cetnury than the date given by G. Bühler[4] since, the term is found to have been used by others less reservedly than he did. But in no case, an inscription datable purely on paleographic grounds was taken up for study if the linguistic evidence does not indicate its antiquity.

Different text versions are noticed in the case of 30 inscriptions.[5] This situation is due mainly to problems of decipherment and errors in print in some cases. Inscriptions with considerable historical and literary importance[6] have been edited and re-edited by many scholars resulting in many text versions. All the important text versions have been recorded at the foot of each text (given in Roman transcription). The standards of a publication, the reputation of an editor and the latest and undisputed nature of a text and its date have all been taken as criteria for the final selection of the text version and the date of every inscription published here. It was the Late M. Somasekhara Sarma who helped me out of these problems in every way.

The inscriptional material is not evenly available from all the regions and districts comprising the present state of Andhra

4. IP, p.84.
5. A3, 12, 16, 19, 23, 44, 46, 48, 49, 51, 80-82, 85, 86, 88, 89, 118, 123, 136, 139 and 144; B 4, 11, 22, 32, 45, 53, 63 and 66.
6. A80-82, 86, 88 and 89.

Pradesh and during all the centuries of the first millennium A.D. Owing to changes made in political boundaries from time to time, 'find-spots' have had to be rearranged on the present political map. 74 inscriptions are available from the Rāyalasīma region, 93 from south coastal region (south of the river Godavari), 62 from north coastal region, and only 4 from the Telangāna region. A certain part of territory from where 15 inscriptions are collected is now in the Orissa state. 5 inscriptions are from Bastar and one from Allahabad. The 'find spots' of 15 other inscriptions are not clearly known.

No areal study is possible out of the material (in many cases) of the pre-7th century since it is available mostly from the inscriptions found in the Guntur district. Comparison of dialectal material (excepting from Telangāna) is possible only during the 7th and 8th centuries and again during the 10th century.

The language of the inscriptions of A-series is predominantly Telugu with certain peculiarities in some cases. 13 inscriptions of this series[7] contain imprecatory verses in Sanskrit which portions are not published here. 10 more inscriptions[8] begin with Sanskrit sentences running into 3 to 6 lines. A78 contains an ancient Kannaḍa passage in the middle of the Telugu text. The operative part of A56, the authorship of A175 and the whole text of A73 are written blended with Sanskrit phrases (in what is known as 'maṇipravāḷa' style of a literary composition). The middle portions of A59,102 and 121 contain fragmentary Sanskrit phrases. Many more inscriptions of this series contain an occassional Sanskrit phrase or a short sentence indicating the name of the scribe, etc. of a grant. But these non-Telugu portions are left out in the publication of texts. 12 inscriptions of B-series[9] contain Telugu phrases inserted into Sanskrit sentences and 6 others of this series[10] contain even a few Telugu sentences. Simimilarly, C3 and 9 have Telugu sentences in the middle of mainly Sanskrit and Kannaḍa inscriptions, respectively. These are also published here.

7. A22, 24, 48, 109, 118, 119, 120, 123, 130, 131, 134 and 148.
8. A80, 126, 127, 135, 136, 139, 140, 144, 148 and 149.
9. B14, 28, 38, 42, 43, 47, 51, 53, 59-61, 67 and 68.
10. B32, 44, 45, 54, 64 and 68.

Most of rhe inscriptions refer to gifts or grants made by kings or highly placed persons and their contents are generally stereotyped. The invocatory passages mentioning royal and personal titles in some cases are written in lengthy Sanskrit compounds with an admixture of Kannaḍa. In some inscriptions witnesses to grants are also mentioned. The language variety employed in most inscriptions is colloquial of the times. One Koravi inscription compares well with the prose of Nannaya in style and execution. Six inscriptions[11] are metrically composed. I have not taken into consideration such of the inscriptions which are said to have been composed metrically in parts. The inscriptions in verse are very useful leading to 'reconstitution' of the half-nasal that had no exclusive graphemic representation in the inscriptional orthography of any period.

Of all the inscriptions published here, two are more significhnt atleast in my view, the first of them being the hithertofore unpublished copper-plate grant from Randuballi (C5) and the other being the Kalakaḍa rock-edict (A 112). The township ruled by Kamalanābha, the grand-father of the great Telugu poet Srīnātha, which was searched for with great zeal and at a great expense by the Late K. Lakshmana Rao occurs in line 27 of C5 in the form of 'kalpaṭṭanabu'. This grant is collected from Raṇḍuballi in Bapatla tq., Guntur Dt. and is dated 764-99 A. D. This is a precious information for the literary historians. The second inscription is from Vāyalpādu tq., Chittoor Dt. and is dated 972 A. D. The juridical points made out in Manusmr̥ti concerning adultery are repeated in Telugu in lines 13–15 of the inscription. This is a priceless information for social historians.

All but two of the 187 inscriptions of A-Series are engraved in the Brāhmī syllabary. The first few lines of A85 are engraved in Dēvanāgarī variety of the Brāhmī script to be followed by the Telugu-Kannaḍa script for the major portion of the text. The Brāhmī script employed in A1 is of the Bhaṭṭiprōlu variety (also called drāviḍī or ḍāmilī)[12] which got separated from the main stock of Brāhmī during the 5th cent. B. C. The Brāhmī script itself, according to G. Buhler, was derived from the oldest of the North Semetic alphabets which was introduced into India

11. A81, 82, 88, 89, 136 and 144.
12 G. Buhler, IP, p. 16.

by c 800 B.C.- 10th cent. B. C. or even earlier[13]. It was elaborated and modified by the ancient Indian grammarians and philologists by c500B.C. or earlier and was used in the Asokan edicts of the 3rd cent B. C. in its modificd from[14]. This script was probably in use in the territory on both flanks of River Kṛṣṇa from about 350 B. C. till about 200 B. C. [15]. Burnell, however, states that its use ended by the 4th cent. A.D.[16] It is from this script that the Telugu-Kannaḍa syllabary (called the Vēngī Cāḷukya script by Burnell but popularly known as Telugu-Kannaḍa 'box-heads') was derived.[17] There are three distinctive sub-types of it, of which, according to Buhler, (i) the *archaic* variety dates between c578 A.D. and 668 A. D. or earlier; (ii) the *middle* variety (called the *calukya* script by Burnell because it was found only in the copper-plate grants of the Eastern Cāḷukyan kings) ranges between c 650 A. D. and c 950 A.D.; and (iii) the third variety, called the *transitional* script by Burnell and *the old Telugu-Kannada* script by J. F. Fleet, dates between c1000 A.D. and 1300 A. D.[18] K. V. Lakshmana Rao corrects the last date for this type of script to 1200 A. D. but Buhler, however, considers that the transition can be noticed during the 8th, 9th and 10th centuries A. D.[19] It is generally believed that Telugu and Kannaḍa syllabaries got separated from the common script from 1300 A.D. but Al-Bīrūnī could notice the divergence from as early as 1030 A.D. [20]

In the present study, we come across the first two sub-types of the common script. The characters of the veṅgī cāḷukya

13. Ibid., pp.24-25, 33-34; I J. Gelb, SW, pp. 187 and 201.
14. Buhler, IP, p 34.
15. Ibid., pp. 47, 49 and esp. 57.
16. A. C. Burnell, ESIP, p. 12.
17. Ibid., p. 14; Buhler, IP, p. 81.
18. Buhler, pp. 81-87; Burnell, ESIP, p. 25.
19. Buhler, IP, p. 92; Āndhra Vijñāna Sarvasvamu 1.374, 377.
20. Burnell, ESIP, p. 25, f.n. 4. For some more details about the origin, growth and development of the Telugu Syllabary, see (i) G. J. Somayaji, ABV, pp. 257-260, (ii) C. Sivaramamurti. IESIS, pp. 42-54 and 150-154, (iii) K.V. Lakshmana Rao, 'Akṣaramulu', Āndhravijñāna Sarvasvamu, 1.334-397, (iv) M. Somasekhara Sarma, Vijñāna Sarvasvamu (Telugu Bhāṣā Samiti) 3.1056-1060, (v) V. Prabhakara Sastry, Telugu Merugulu, pp. 93-100, (vi) T. Ramachandra, Mana lipi puṭṭupūrvōttarālu, pp. 97-160 and several other books like 'Vaiyākaraṇa pārijātamu' by V. Ch. Sitaramaswamy. etc.

script, unlike those of other sub-types, were always engraved from bottom to top. The four inscriptions (A17,18,25 and 36) engraved in this variety are assigned to the 7th cent. A. D. The 11 inscriptions written in the archaic variety (A62-64,66-73) are assigned, to be conservative, to the 8th cent. A.D. All the Vaydumba inscriptions, stated in the Epigraphical reports as engraved in the archaic or ancient script (A92-94,98,100 and101), are assigned to the 9th/10th cent. A.D. Similarly, all the inscriptions stated to belong to the pre-Nannaya period (A116-118) are assigned to the 10th cent. A.D.

Mention of dates in numerals was first made in India in the Srikakulam grant of the 8th cent. A.D.[21] Word numerals came into vogue from 815 A.D.[22] In the corpus, every detail of the date except the year in Saka Era is first found in A 11 of 600-500 A.D. The year of the grant was first found in A 103 of 914 A.D., but the word denoting the Era was lost. The earliest occurrence of the date in an inscrption in the Saka Era was in A 111 of 972 A.D. The earliest use of plain words denoting numerals is noticed in A 119 of 1006 A.D. The earliest employment of word-symbols indicating the date of the grant is in A144 of 1075-76 A.D.

The manv wrong readings in texts are mainly due to similarities in graphs and also to the carelessness and spelling habits of the scribes or sculptors. The graphs for /th/ and /nr̲/ are almost similar. The dot and horizontal bar are always not clearly seen engraved. Signs for /ḷ/ and /ḍ/ are nearly the same upto 1200 A.D.[23] Also /d/ and /ḍ/,/l̲/ and /r̲/, and for some time /nr̲,l̲, and r̲/ were represented by graphs almost similar to each other. No orthographic distinction was made between /e/ and /ē/, and /o/ and /ō/ until the 17th cent. A.D.[24] In many cases, the length of a vowel was generally left unmarked, except in the case of /ī/ and /ū/[25]. But a study of the corpus shows that even in the case of /ī/ and /ū/, the situation is far from being clear. The representation of double consonants by single

21. Bühler, IP, p. 105.
22. Ibid., p. 106.
23. Burnell, ESIP, p. 28.
24. K. Lakshmana Rao, Andhra Vijñāna Sarvasvamu, 1.378; T.Ramachandra, MLPP, pp. 131, 132 and 135; A. C. Burnell, ESIP, p. 30.
25. Bühler, IP, p. 48;. T. Ramachandra, Op. cit.

ones and omission of non-aspirates before aspirates are also common.[26] *Anusvāra* is said to have been employed to indicate gemination of a consonant. Gemination of a stop following *anusvāra* or a flap, though not universal, is a very common practice[27]. Added to these, is the speciality of the sign for *anusvāra* [o]. Epigraphists believed that an inscription can be dated on the basis of the location of the graph for *anusvāra* in a given grant. Burnell offers a detailed explanation regarding the location and quality of *anusvāra.* The 'bindu' [o] was always engraved *above* the line in cēra grants; it was *on* the line in cāḷukya grants.[28] The sign for *anusvāra* was originally a dot [.] and a superscript on the right or left of the following syllable. It gradually developed into 'zero' and was written above the line on the right side at the time of Nannaya. In the post-Nannaya period or sometimes even in grants contemporaneous to him, it was written alongside of the following and the preceding syllables. Its notation was generally neglected in writing right from the Prākr̥t records of the 2nd cent. A.D.[29] It may be useful to quote here the remarks of J.Ph. Vögel on the situation. He says : "The sign for anusvāra too has often been omitted, while in several cases it is difficult to decide whether what appears to be a dot over the akṣara may not be a depression in the surface of the stone due to accident........."[30]. The same holds good in the case of Telugu inscriptions also. The situation becomes more complicated since it was used as a cover-symbol for homorganic nasals.

The four symbols for /l̲,ḷ,r̲ and nr̲/ occur in the corpus from a very early date. The symbol for /l̲/ occurs in B 13 of 506 A. D. at the earliest. [31] The symbol for /ḷ/ first occurs in B9 of 426 A.D. but in a word of doubtful etymology. Its earliest clear occurrence is noticed in B13 of 506 A.D. The symbol for /r̲/ first appears in B8 of 395-410 A. D. in a place-name 'ar̲utor̲e'. The graph for /nr̲/ first occurs in B12 of the 5th cent.

26. Bühler, op. cit.
27. Regarding gemination of a stop : MLPP, pp. 138-140; re: that of a consonant following /r/ : G. S. Gai, HGOK, p. 12, f.n. 31.
28. ESIP, p. 30, MLPP, pp. 137-142; IP, pp. 48 and 88.
29. Op. cit.
30. Vögel as quoted by M. A. Mehendale, HGIP, p. 107.
31. C. Sivaramamurti, IESIS, p. 151; MLPP, p. 104; M. Somasekhara Sarma, Vijñāna Sarvasvamu, 3.1057.

A. D.[32] This was subjected to various kinds of interpretations and was given various values by different scholars at different times. The one peculiarity of the graph is that it almost always occurred in conjuction with the symbol for /n/ and as the second member of the cluster /nṟ/. It is only in one recent find that it occurred along with the graph for /ṇ/.[33]

The primary and secondary forms of the symbols for [ḷ, ḹ, and r̥̄], the primary forms of the signs for [ai̥ and au̥] and the graph for [jñ] do not occur in the corpus.

Gemination of consonants following the rēpha [r] is an orthographic practice borrowed from Sanskrit. Native words are also written in this manner from the 7th cent. A.D., just like loans. This practice was in descending frequency in the case of unassimilated loans from the begining of the 11th cent. A. D. but became almost accomplished in the case of native element from that time. Geminating a stop following the *anusvāra* is an orthographic practice developed in Telugu from 9th/10th cent. A. D. The number of instances in the material in which a stop was geminated following *anusvāra* are only 36 as against the 347 instances of non-gemination. This means that the practice in question was far from being accomplished by 1100 A. D.

I have not given to social and political histories the importance I gave here to the history of the language. But at the foot of the inscriptional texts references to various historical evidences leading to dating them and different arguments of various scholars are supplied alongside of different text versions. Keeping in view the needs of scholars who know only Telugu or English, the texts are given in both the scripts. But to save space, text versions are supplied only in the Roman script. After providing the texts of inscriptions series-wise and in chronological order, a concordance of the inscriptional glossary is given in both Telugu and English. But the grammatical descriptions of the items, their cognates and etymologies with reconstructed forms are supplied only in Roman script and English so as to avoid difficulties in printing and to save space. I have been selective while supplying cognate words

32. K. Ramakrishnaiah, JVOI, 12.18-20;110-111.

33. See the text of A 58.

and references to the discussions of scholars so as to reduce the bulk of the book, the details of which can be gathered from such source books like the 'Dravidian Etymological Dictionary' and others cited extensively as and when necessary. The important features and aspects which are accountable from a study of the language of the inscriptions are supplied in the following pages in both Telugu and English, separately. The brief essays are highly abridgad forms of a historical grammar of Early inscriptional Telugu written by the undersigned. They contain the major conclusions in my doctoral dissertation.

I respectfully dedicate this work to the Late Mallampalli Somasekhara Sarma, the doyen of Andhra historians and paleographists whose affection and unstinted help in the collection of material and in resolving the text versions are priceless. May God rest his soul in peace.

I am grateful to all those who helped me in collecting the material. I am indebted to the Late M. Venkataramaiah and K. Harshavardhana Sarma and to Dr. D. C. Sircar and Sri H.K. Narasimha Swamy. I am grateful to the Government of India for the scholarship given to me covering a portion of my research period and to Sarva Sri A. Ramakrishna Rao and A. Srinivasa Rao Pantulu for the library facilities extended to me. I can not forget Professors G. J. Somayaji, Bh. Krishnamurti, N. Venkata Rao and T. Mahalingam for the help I received from them while researching. I thank the authorities of the Andhra University for admitting me to research course and those of V. R. S. & Y. R. N. College, Chirala, for giving me leave facilities.

Research without prospects of publication is useless. I am very grateful to the Executive Board of the A. P. Sahitya Akademi and especially to its Secretary, Sri D. Ramanuja Rao for having agreed to publish the work in recognition of my labours in the field.

Printing in two languages and scripts with mny diacritics is a difficult job. This can be appreciated by those who know the general standards of printing in our country. In this light, I pay compliments to Messrs B.V.R. Balreddy & Co., Secunderabad, for the neat execution of the work.

B. RADHAKRISHNA

ఉపయుక్తగ్రంథాలు (BIBLIOGRAPHY)

Adharvaṇāchārya, Vikṛti Vivēkamu (or Adharvaṇakārikāvaḷi) with "Kavijanamaṇḍana" commentory by Dvitintriṇī Sītārāmakavi and review by V.Ch. Sitaramaswami Sastry, V. Ramaswamy Sastry and Sons., Madras, 1955 (2nd edn.).

Allen, W.S., Phonetics in Ancient India, London, 1953.

Anantāmātya, Anantacchandamu (or Chandōdarpaṇamu), V. Ramaswami Sastry and Sons, Madras, 1947 (2nd edn.),

Anavaratavinayakam Pillai, S., "Dravidic Studies III: The Sanskri Element in the Vocabularies of the Dravidian Languages," Government Press, Madras, 1923.

Anjaneya Sastry, K., "Anunāsika prāsamu: Appakavīyamu", Bh. 19.541-544.

Appakavi, K., Appakavīyamu, V. Ramaswami Sastry and Sons, Madras, 1951.

Avadhani. D.V., "Telūgun andali Vṛttagandhi Gadyamulu," ASPP 44.211-223.

——, "Gāthāsaptaśati lōni Telūgu Padamulu", ASPP 43.35-48.

——, "Prāṇnannayu Yugamu, Hyderabad, 1960.

——, and Ramakrishna Rao, A., Nannaya Pada Prayōga Kōśamu, APSA, Hyderabad, 1960,

Bhaduri, M. B., A Mundari-English Dictionary, Calcutta University Press, Calcutta. 1931.

Bhattacharya, S., "Koṇda Language (Grammar and Vocabulary)". Reprint from the Bulletin of the Department of Anthropology, Government of India, Indian Museum, Calcutta (Part I, pp. 217-248).

——, The Parji Language: A Dravidian Language of Bastar, Stephen Austin and Sons Ltd., Hertford, 1953.

Biligiri, H.S., "The Nasal Phonemes of Kannaḍa", IL 16. 306-308.

Bloch, Jules, "The Intervocalic Consonants in Tamil", translated by J. D. Anderson, IA (1919), pp. 191-195.

____, "Some Problems of Indo-Aryan Philology", BSOS 5.720-756.

____, The Grammatical structure of Dravidian Languages, translated by R. G. Harshe, Deccan Gollege, Poona, 1954.

Bloomfield, Leonard, Language, George Allen and Unwin Ltd., London, 1955.

Brown, C. P., A Telugu-English Dictionary, Second edition, revised by M. Venkataratnam, W. H. Cambell, and K. Veeresalingam pantulu, Society for Promoting Christian Knowledge, Madras, 1930.

Bühler, George, Indian Paleography, Indian Studies: Past and Present, Calcutta (?1959).

____, On the Origin of Indian Brāhma Alphabet (2nd edn., revised), Indian Studies No. 3., Strassburg, 1898.

Burgess and Natesa Sastry, S. M., Tamil and Sanskrit Inscriptions.

Burnell, A. C., Elements of South-Indian Paleography, second edition, enlarged and improved, London, 1878.

Burrow, T., "Dravidian Studies I", BSOAS 9.711-722

____, ,, ,, II", BSOAS 10.289-297

____, ,, ,, III", BSOAS 11.122-139

____, ,, ,, IV", BSOAS 11.328-356

____, ,, ,, V", BSOAS 11.595-616

____, ,, ,, VI", BSOAS 12.132-147

____, ,, ,, VII", BSOAS 12.365-396

____, "Some Dravidian Words in Sanskrit", TPS (1945), pp. 79-120.

____, Some Loan Words in Sanskrit", TPS (1946), pp.1-30

____, and Bhattacharya, S., The Parji Language, A Dravidian Language of Bastar, Stephen Austin and Sons, Ltd., Hertford, 1953.

____, and Emeneau, M.B., A Dravidian Etymological Dictionary, Clarendon Press, Oxford, 1961.

Butterworth, A. and Venugopaul Chetty, V., A collection of the Inscriptions on Copper-plates and Stones in the Nellore District, Madras (3 vols.), Madras, 1905.

Caldwell, the Rt. Rev. Robert, A Comparative Grammar of the Dravidian or South-Indian Family of Languages, (3rd edn., revised and edited by the Rev. J. L. Wyatt and T. Ramakrishna pillai), reprinted by the University of Madras, Madras, 1956.

Chatterji, S.K., "Old Tamil, Ancient Tamil and Primitive Dravidian", IL 14.1-19.

Chinnaya Sūri, P., Bāla Vyākaraṇamu with "Sarvasvapēṭika" commentory by D. Ramamurti, V. Ramaswami Sastry and Sons, Madras, 1950.

Droese, the Rev. Ernest, Introduction to the Malto Language, Secundra Orphanage Press, Agra, 1884.

Elson, B. and Pickett, V.B., "Beginning, Morphology-Syntax," Summer Institute of Linguistics, Santa Ana, California, 1960.

Emeneau, M. B. "The Dravidian Verbs 'come' and 'give'," Lg. 21.184-213.

______, Kolami: A Dravidian Language, University of California Publications in Linguistics, Vol. 12., Berkeley, 1955

______, "The Nasal Phonemes of Sanskrit," Lg. 22.86-93.

______, "Toda, A Dravidian Language," TPS (1958), pp. 15-66.

______, "Proto-Dravidian *c-: Toda t-," BSOAS 15.98-112.

______, "A Dravidian Comparative Grammar," unpublished type-script, Summer School of Linguistics, Coimbatore, 1959.

______, "Some Indian Etymologies", IL (Sir Ralph Turner Jubilee Volume I. 1958), pp. 71-74.

______, and Burrow, T., A Dravidian Etymological Dictionary, Clarendon Press, Oxford, 1961.

Fries, C. C. and Pike, K. L. "Coexistent Phonemic Systems", Lg. 25.29-50.

Gai, G. S., A Historical Grammar of Old Kannaḍa (based entirely on the Kannada Inscriptions of the 8th, 9th, and 10th centuries A.D.), Deccan College, Poona, 1946.

Gelb, I.J., A study of Writing- The Foundations of Grammatology, University of Chicago Press, Chicago, Illinois, 1952.

Ghatage, A.D., "Phonetics and Phonemics in Historial Linguistics," I in IL (Sir Ralph Turner Jubilee Volume, 1958), pp. 182-187 and II in IL 21.83-88.

Goda Varma, K., Indo-Aryan Loan-words in Malayāḷam, Rama Varma Bros., Valivokara, 1946.

Grierson, G.A., Linguistic Survey of India, Vol. IV, Calcutta, 1906.

Harris, Zellig S., Methods in Structural Linguistics, second impression, University of Chicago Publications, 1955.

Hockett, Charles F., A Course in Modern Linguistics, The Macmillan Co., New York, 1958.

Hoenigswald, H.M., Language Change and Linguistic Reconstruction, University of Chicago, Chicago, 1960.

Iswara Dutt, K., "Prācīnāndhra Bhāṣa-rēphamu", Bh. 7.151-160.

______, "śāsanamula lōni Telūgu Bhāṣa", Pratibha, Vol. I, No. I.

Kētana, M. "Āndhra Bhaṣā Bhūṣaṇamu" with 'Divyaprabhā' commentory of D. Surayya and preface by V. Gopalakrishnaiah, Tenali, 1953 (and also 1949 publication of V. Ramaswami Sastry and Sons, Madras).

Kittel, F., A Kannaḍa-English Dictionary, Basel Mission Book and Tract Depository, Mangalore, 1894.

Kodandaramaiah, T., "Drāviḍa Bhāṣā Sāmya Pada Kōśamu," Bh. 39.19-26.

Krishnamacharyulu, C.R., "Subject Index to the Annual Reports (for 1887-1936) on South Indian Epigraphy, Madras, 1940.

Krishnamurti, Bh., "Evolution of proto-Dravidian *ḻ in Telugu", Saṃskṛiti, Rajahmundry, 1953-54 (I and II).

Krishnamurti. Bh., "Koṇḍa Language", unpublished field-notes.

———, "The History of vowel-length in Telugu Verbal Bases," JAOS 75.237-52.

———, "Proto-Dravidian *ẓ, IL (Sir Ralph Turner Jubilee Volume I- 1958), pp. 259-93.

———, "Alternations i/e and u/o in South Dravidian", Lg. 34.458-468.

———, Telugu Verbal Bases, University of California Press, Berkeley and Los Angeles, 1961.

———, "A Telugu Reader", unpublished typescript (1959).

———, "Introduction to Comparative Dravidian", unpublished typescript (1959.)

Krishnarao, B.V., "Early Dynasties of Āndra Dēśa", Madras, 1942.

———, editor, Rājarājanarēndra Paṭṭābhiṣēka Sañcika (Telugu), 1st edn., Andhra Historical Research Society, Rajahmundry, 1922.

Krishna Reddi, D. V., "Telugu Kavitam eppaṭidi", Bh. 39. 87-89.

Lakshmana Rao, K. V., "Akṣaramulu", Āndhra Vijñāna Sarvasvamu, pt. I; pp. 334-397.

———, Editor-in-chief, Āndhra Vijñāna Sarvasvamu, pt. I, Madras, 1916.

———, "Rājarāju Kūturu Sōmala dēvi śāsanamu", RPS, pp. 25-29.

———, "Nārāyaṇa bhaṭṭu Kūturu Kupama", RPS, pp.114-115.

———, "Yuddhamalluni Bejavāḍa śāsanamu", Ap. 13.162-164.

Lakṣmaṇakavi, P., Āndhra Nāma Saṅgrahamu, V. Ramaswami Sastry and Sons, Madras, 1949.

Mahalingam, T. V., "The Banas in South Indian History", JIH 29.153-181.

Master, A. M., "Indo-Aryan and Dravidian III", BSOAS 12.340-364.

Master, A.M., "Intervocalic Plosives in Early Tamil", BSOAS 9.1003-1008.

______, "Indo-Aryan and Dravidian", BSOAS 11.297-307.

Mehendale, M. A., Historical Grammar of Inscriptional Prakrits, Poona, 1948.

Meillet, A., Historical and General Linguistics, translated by N. G. Kalelkar, IL 22.98-109.

Nannaya (?), Āndhra śabda Cintāmaṇiḥ, with Telugu notes, V. Ramaswami Sastry and Sons, Madras, 1956.

Narayana Sastra, T., "Prāṇnannaya Yugamu: Chandōvikāsamu", a doctoral dissertation in Telugu, unpublished, Andhra University library, Waltair. (?1956).

Narayana Rao, C., "Bhāratāndhrabhāṣā lakṣaṇamu", RPS, pp. 43-50.

______, Āndhra Bhāṣā Caritramu (History of Telugu Language), 2 Vols., Andhra University Publication, Waltair, 1937.

Narasimhia, A. N. A Grammar of the Oldest Kanarese Inscriptions, University of Mysore, Mysore, 1941.

______, History of Kannada Language, Mysore, 1934.

Natesa Sastry, S. M., Archaeological Survey of South India, Vol. II (compiled for Robert Sewell), Madras, 1884.

______, and Burgess, Tamil and Sanskrit Inscriptions.

Nida, Eugene A., Morphology (2nd edn., 4th printing), University of Michigen, Ann Arbor, 1956.

Peddanārya, C., Lakṣaṇasārasaṅgrahamu, Āndhra Sāhitya Pariṣat publication No. 42, Kakinada, 1940.

Pickett, Velma B. and Elson, B., "Beginning, Morphology-Syntax", Summer Institute of Linguistics, Santa Ana, California, 1960.

Pike, Kenneth L., Phonemics, University of Michigen, Ann Arbor, fifth printing, 1956.

______, and Fries, C.C., "Coexistent Phonemic Systems", Lg. 25.29-50.

Prabhakara Sastry, V., Telūgu, Meṟūgulu, Āndhra Granthamāla, Madras, 1948.

Prabhakara Sastry, V., "Nannayakū būrvamu Chandassu", RPS, pp.29-33.

______, śāsana Viśēṣamulu, V. Ramaswami Sastry and Sons, Madras, 1924.

Pratapa Reddi, S., Āndhrula Sāṅghika Caritra, Āndhra Sārasvata Pariṣattu, Hyderabad (3rd impression).

Raghava Rao, G. V., Āndhra Gadya Vāṅmaya Caritra, Vol.I, 1923.

Ramachandra, T., Mana Lipi Puṭṭu Pūrvōttarālu, Viśālāndhra Pracuraṇālayam, Bezwada, 1957.

______, "Gāthā Saptaśātilōni Tenugu Padālu", Bh.25.409-422.

Ramaiah Pantulu, J., "Prācīnāndhra śāsanacatuṣkamu", ASPP 24.158-162.

______, ed., śāsana Padya Mañjari, 2vols., Āndhra Sāhitya Parisattu, Kakinada, 1930 and 1937.

Ramakrishnaiah, K., Dravidian Cognates, University of Madras Madras, 1944.

______, "Nannayakū būrvam Āndhra Bhāṣā sthiti", Bh.7.879-886.

______, "Telugu Language of the First Millennium A.D.", JVOI 12.12-28, 99-121; 13.16-47, 95-103; and 15.71-85.

______, "Andhra Bhāṣā Vāṅmayamulu: Prākṛta Samparkamu", Bh.18.4-8.

______, "Drāviḍa Bhāṣalu-Sandhi," Bh.8.57-61.

______, "Drāviḍa Bhāṣā Lakṣaṇamu-Tolkāppiyamu", Bh.9.661-665, 847-852: and 10.6-11 and 179-183.

______, "Drāviḍa ḻakāramu: Telūgulō dāni pariṇāmamu", JVOI 12.25-55.

Ramakrishna Rao, A. and Avadhani, D.V., Nannaya Pada Prayōga Kōśamu, APSA, Hyderabad, 1960.

Ramamurti Pantulu, G. V., "Rājarāju Kālamand unna Tenugu Bhāṣa", RPS, pp. 116-128.

______, Vyāsāvaḷi, 2nd impression, Viśālāndhra Pracuraṇālayam, Bezawada, 1958.

Ramanaiah, B. V., "Inupa Yeḍlu", Bh. 14.25-27.

Rama Rao, M., "The Chōlas of Rēnāḍu", JAHRS 7.215-228.

———, ed., Journal of Andhra History and Culture, Guntur.

Ramaswami Aiyar, L. V., "Aphaeresis and Sound Displacement in Dravidian", QJMS 22.448-480.

———, "Tamil ḻ", JOR 9.140-147 and 195-210.

———, "Dravidic Glides", VS (G. V. Ramamurti Pantulu Commemoration Volume-English Section), p. 337 ff.

Ranga Kavi, K., Sāmba Nighaṇṭuvu, V. Ramaswami Sastry and Sons, Madras, 1949.

Rēcana, M., Kavijanāśrayamu, V. Ramaswami Sastry and Sons, Madras, 1960.

Sankaranarayana, P., A Telugu-English Dictionary, revised and enlarged, V. Ramaswami Sastrulu and Sons, Madras, 1953.

Schulze, the Rev. F.V.P., A Grammar of the Kuvi Language, Graves, Cookson and Co., Madras, 1911.

Sekhar, A.C., Evolution of Malayalam, Deccan College Dissertation Series, No. 10, Poona, 1953.

Seshadri, A., Āndhra Kriyā Viśēṣamulu", Bh. 11.685-90.

Seshadri Ramana Kavulu, edd., Teliṅgānā śāsanamulu, Vol. I, Laksmaṇarāya Pariśōdhaka Maṇḍali, Hyderabad, 1935.

Sewell, Robert, Historical Inscriptions of Southern India, edite dby Krishnaswami Aiyangar for the Madras University, Madras, 1932.

Sircar D. C., Select Inscriptions Bearing on Indian History and Civilisation, University of Calcutta, 1942.

Sitaramacharyulu, B., śabda Ratnākaramu (Telugu-Telugu Dictionary) Dēśa Bhāṣā Granthakaraṇa sabha, Madras, 1912.

———, Praudha Vyākaraṇamu (or Triliṅga Lakṣaṇa śēṣamu), V. Ramaswami Sastry and Sons, Madras, 1947.

Sitaramaswami Sastry, V. Ch. Āndhra Vyākaraṇa Saṃhitā Sarvasvamu, Andhra University, Waltair, 1951-52.

———, Vaiyākaraṇa Pārijātamu, Andhra University, Waltair.

Sivaramamurti, C., Indian Epigraphy and South Indian Scripts, Bulletin of the Madras Government Museum No.4, Madras, 1952.

Somasekhara Sarma, M., "Prācīnāndhra Bhāsā Svarūpamu", RPS, pp. 50-72.

———, "Dharmavaramu śāsanamulu", Bh. 5.613-620.

———, "Modaṭi JayasiṅghaVallabhuni Mācerla śilāśāsanamu", Bh.23.182-183.

———, "Lipi Pariṇāmamu", Vijñāna Sarvasvamu, Vol. III, pp. 1056-1060 (Telugu Saṃskṛti), Telugu Bhāṣā Samiti, Madras.

———, "Nannayaku Pūrvapu Telugu śilāśāsanamulu", Bh. 5. 473-484.

Somayaji, G.J., "Some Words Denoting Relationship in the Dravidian Languages", Annals of the Oriental Research, 12.251-259 (Madras, 1938).

———, Āndhra Bhāṣā Vikāsamu, Visakhapatnam, 1948.

Sreekantaiah, T. N., "Affricates in Kannaḍa Speech", IL 14.83-90.

Srinivasachar, P., ed., A Corpus of Inscriptions in the Telingana Districts of H.E.H. The Nizam's Dominions (Part II) No. 13, Hyderabad Archaeological Series, 1940.

Subbaiah, K. V., "A Primer of Dravidian Phonology", IA 38. 159-170 and 769-800.

Sūra Kavi, A., Āndhra Nāma śēṣamu, V. Ramaswami Sastry and Sons, Madras.

Suryanarayana, K., "Ahadanakara śāsanamu", Bh. 14.825-47.

———, "Inapa Goṟyalu", Bh. 13.642.

Tagare, G. V., Historical Grammar of Apabhraṃśa, Poona, 1948.

Thyagaraju, A. F., "The Development of Dravidian ḻ," VS, pp. 75-88.

Tyagaraju, A.S., "A Study of Telugu Place-Names", JAHRS 14.49-66, 16.16-41, 18.123-138, 22.182-184, and 23.124-144. (incomplete).

———, "The Etymological Development of Some Dravidian Verbal Themes", JAHRS 7.99-102.

Varma, Siddheswar, Critical Studies in the Phonetic Observations of Indian Grammarians, London, 1929.

Venkanārya, Kōṭi, Āndhra Bhāṣārṇavamu, V. Ramaswami Sastry and Sons, 1931.

Vekataramayya, M., "The Battle of Soremadi", Journal of the Madras University, Madras, 12.193-219.

Venkatarao, N., Āndhra Vacana Vāṅmayamu, Āndhra Grantha Māla, Madras, 1954.

______, Tenūgu Kavula Caritra (from the earliest times to 1250 A.D.), Madras, 1953.

______, Bhāṣā Pariśōdhana: Prayōga Viśēṣamulu", Madras, 1950.

Venugopaul Chetty, V. and Butterworth, A., A Collection of the inscriptions on Copper-plates and stones in the Nellore District, Madras (3 vols.), 1905.

Weinreich, U., Languages in Contact: Findings and Problems, Linguistic Circle of New York, New York, 1953.

Whorf, Benjamin, L., Language, Thought, and Reality, edited by John B. Caroll, Chapman and Hall Ltd., London, 1956.

Winfield, W.W., A Grammar of the Kui Language, Bibliotheca Indica, No. 245, Asiatic Society of Bengal, Calcutta, 1928.

Yasoda Devi, V., "The History of Andhra Country," (a D. Litt. Dissertation), JAHRS 22.1-52,23.1-114. 24.37-80, 25.52-152, 26.1-102, and 27.1-44.

సంకేతవివరణం (ABBREVIATIONS)

Books and Periodicals

AB	Āndhra Bhāṣārṇavamu
ABB	Āndhra Bhāṣā Bhūṣaṇamu
ABC	Āndhra Bhāṣā Caritramu
ABV	Āndhra Bhāṣā Vikāsamu
AK	Appa Kavīyamu
An. Re/A.R.	Annual Report (of the Epigraphy Department)
AP./Ap.	Āndhra Patrika
APSA	Andhra Pradesh Sahitya Akademi
ASC	Andhrula Sāṅghika Caritra
ASCM	Āndhra śabda Cintā Maṇi
ASPP	Āndhra Sāhitya Pariṣat Patrika
ASSI	Archaeological Survey of South India
AVS	Āndhra Vijñāna Sarvasvamu
AVSS	Āndhra Vyākaraṇa Saṃhitā Sarvasvamu
AVV	Āndhra Vacana Vāṅmayamu
BDC	Bulletin of the Deccan College, Poona
Bh.	Bhārati
Br.	Brown's (Telugu-English Dictionary)
BSO(A)S	Bulletin of the School of Oriental (and African) Studies.
BV	Bāḷa Vyākaraṇamu
CDL	Comparative Grammar of the Dravidian or South Indian Family of Languages
CIT	A Corpus of Inscriptions in the Telingana districts of H.E.H. the Nizam's Dominions).
DED	Dravidian Etymological Dictionary
DS	Dravidian Studies
EI	Epigraphia Indica
ESIP	Elements of South Indian Paleography

GOKI	A Grammar of the Oldest Kanarese Inscriptions
HGA	A Historical Grammar of Apabhraṃśa
HGIP	A Historical Grammar of Insciptional Prakrits
HGOK	A Historical Grammar of Old Kannaḍa
HISI	Historical Inscriptions of South India
IA	Indian Antiquary
IALM	Indo-Aryan Loan-words in Malayāḷam
IL	Indian Linguistics
IP	Indian Paleography
JAHC	Journal of Andhra History and Culture
JAHRS	Journal of the Andhra Historical Research Society
JAOS	Journal of the American Oriental Society
JIH	Journal of Indian History, Trivandrum
JMU	Journal of the Madras University
K	Krishnamurti, Bh. (Koṇḍa field-notes, unpublished
Lg.	Language
LSI	Linguistic Survey of India
MAMP	Manual of the Administration of the Madras Presidency
MLPP	Mana Lipi Puṭṭu Pūvōttarālu
NI	A collection of the Inscriptions on Copper-plates and stones in the Nellore Districts, Madras.
PV	Prauḍha Vyākaraṇamu
QJMS	Quarterly Journal of Mythic Society
RPS	Rājarājanarēndra Paṭṭābhiṣēka Sañcika
SIAR	Subject Index to the Annual Reports (on South Indian Epigraphy)
SII	South Indian Inscriptions
SIS	Indian Epigraphy and South Indian Scripts
SPM	śāsana Padya Mañjari
SR	śabda Ratnākaramu

SRN	Sūrya Rāya Āndhra Nighaṇṭuvu
STE	P. Sankaranarayana's Telugu-English Dictionary
TFM	Telugu Language of the First Millennium A.D.
TPS	Transactions of the Philological Society
TS	Telingāṇā śāsanamulu
TVB	Telugu Verbal Bases
VS	Vyāsa Saṅgrahamu (G. V. Ramamurti Commemoration Volume)
VSS	Vijñāna Sarvasvamu (Telugu Saṃskṛti)
VV	Vikṛti Vivēkamu (or Adharvaṇakārikāvaḷi)

Languages

AP.	Apabhraṃśa	Mlt.	Māltō
Brah.	Brahui	NIA	New Indo-Aryan
CDr.	Central Dravidian	Nk.	Naikī
Dr./Drav.	Dravidian	OIA	Old-Indo-Aryan (or Sanskrit)
ETe.	Early Telugu		
Ga.	Gadaba	Oll.	Ollāri
Go.	Gōṇḍī	Pa.	Pāḷī
Hi.	Hindī	PCDr.	Proto - Central Dravidian
IA	Indo-Aryan		
Ka.	Kannaḍa	PDr.	Proto-Dravidian
Klm.	Kolāmī	Pkt.	Prākṛt
Ko.	Kōta	Pj.	Parjī
Kod.	Koḍagu	PSDr.	Proto - South Dravidian
Koṇḍa			
Kui		SDr.	South Dravidian
Kur.	Kurukh	Skt.	Sanskrit
Kuwi		Ta.	Tamil
Ma.	Malayāḷam	Te.	Telugu
Mar.	Marāṭhī	To.	Toda
MIA	Middle Indo-Aryan	Tu.	Tuḷu

General

abl.	ablative
acc.	accusative
adj.	adjective
adv.	adverb
a.l.	assimitated loan word
allom.	allomorph
aux.	auxilary
bl.	blend
C	Consonant
caus.	causative
cent.	century
cf.	confer, compare
class.	classical
colloq.	colloquial
concess.	concessive
cont.	continuous
cpd.	compound
dat.	dative
def.	defective
der.	derivative
dial.	dialectal
Dt./dt.	District
ed.	Editor
edn.	edition
eg.	exempli gratia, for example
esp.	especial(ly)
ety.	etymology, etymologically
fem.	feminine
fin.	finite
f.n.	foot-note
fut.	future
gen.	genitive
gram.	grammatical
hab.	habitual
hon.	honorific
ibid.	ibidem, in the same book, chapter, page, etc.
id.	idem, the same as previously mentioned.
i.e.	id est, that is
imp.	imperative
indecl.	indeclinable
inf.	infinitive
ins.	inscription
inscr.	inscriptional
instr.	instrumental
intr.	intransitive
lit.	literal, literally
loc.	locative
M	Anusvāra, full or half nasal, transcribed as ṃ and ⁿ or ˜, respectively
masc.	masculine
Mdn.	modern
N	Homorganic nasal, any of ŋ, ñ, ṇ, n or m
n.	noun
neg.	negative

neut.	neuter	S	Stop (consonants k, c, ṭ, t, p and g j, ḍ, d, b)
No.	number	sg.	singular
nom.	nominative	suf.	suffix
n.pr.	noun propria, personal name	s.v.	sub verbo, under the word or heading
num.	numeral or number	Tq.	Taluk
n.w.	native word	tr.	transitive
obl.	oblique	u.a.l.	unassimilated loan word
p.	page	V	Vowel
p.adj.	past adjective	var.	variant
pers.	person	vb.	verb
p.fin.	past finite	viz.	videlicit, namely, that is to say
phr.	phrase	vocab.	vocabulary
p.n.	place name	vol.	volume
pl.	plural	vs.	versus, as against
ppt.	past participle	v.s.v.	vide sub voce, see under the word(s).
pres.	present		
prob.	probable, probably		
pron.	pronoun		
pub.	published		
ref.	refer to		

లిప్యంతరణం (Transliteration)

ఈ గ్రంథంలో వాడిన అకారాది వర్ణక్రమం :

అ (a), ఆ (ā), ఇ (i), ఈ (ī), ఉ (u), ఊ (ū), ఋ (ṛ), ఎ (e), ఏ (ē), ఐ (ai), ఒ (o), ఓ (ō), ఔ (au); ం (ṃ), ఁ (ṽ), ః (ḥ); క (k), ఖ (kh), గ (g), ఘ (gh), ఙ (ŋ), చ (c), ఛ (ch), జ (j), ఝ (jh), ఞ (ñ), ట (ṭ), ఠ (ṭh), డ (ḍ), ఢ (ḍh), ణ (ṇ), త (t), థ (th), ద (d), ధ (dh), న (n), ప (p), ఫ (ph), బ (b), భ (bh), మ (m), య (y), ర (r), ఱ (ṟ), ల (l), ళ (ḷ), వ (v), శ (ś), ష (ṣ), స (s), హ (h), ఱ (ḻ).

క్రీ.శ. 1100 వరకున్న ప్రాచీనాంధ్రభాషలో 23 హల్లులూ 10 అచ్చులూ ఉన్న దేశ్యవర్ణమాల ఉండేది, / క, గ, ఙ, చ, జ, ట, డ, ణ, త, ద, న, ప, బ, మ, య, ర, (ఱ), ల, ళ, వ, స, హ, (ఴ) / అనేవి హల్వర్ణాలు. వీటిలో కుండలీకరించి ఇచ్చిన / ఱ, ఴ/లు రెండూ చారిత్రక కాలంలోనే ప్రత్యేకవర్ణత్వాన్ని కోల్పోయినాయి. అప్పటి అజ్వర్ణాలు /అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఎ, ఏ, ఒ, ఓ / అనేవి పది. [ఐ, ఔ]లకు [అయ్, అవ్]లకు అర్థభేదకత్వం లేనందువల్ల అవి ప్రత్యేకవర్ణాలు కావు అరసున్న సంధిగతవర్ణమే గాని ప్రత్యేకవర్ణం కాదు. పఞ్చిన / పన్చిన[1] వంటి ప్రయోగాలవల్ల ఞ కారం నకారానికి సవర్ణమేగాని ప్రత్యేకవర్ణం కాదని చెప్పాలి. నిండుసున్న వర్గానునాసికాలకు పర్యాయసంకేతమేగాని ప్రత్యేకవర్ణంకాదు. ౘ, ౙ లకు ప్రయోగం కనిపించదు. కాని 'మొదత్స' అనే అనే శబ్దంలోని 'త్స' చకారాన్ని సూచించటానికి మరో సంకేతం లేనందువల్ల ప్రత్యామ్నాయంగా వాడింది కావచ్చు. సంస్కృత ప్రాకృత పదజాలం ద్వారా తెలుగులో ప్రవేశించిన సహావర్ణాలు మరి పదున్నాయి: / ఖ, ఘ, ఠ, థ, ధ, ఫ, భ, శ, ష /. అయితే ఠకారం ప్రత్యేకవర్ణమనటానికి తగిన నిదర్శనలు శాసనభాషలో దొరకలేదు. [ౠ, ఌ, ౡ] ధ్వనులకు ప్రయోగం లేదు. ఋకారానికి 'రి'కి అర్థభేదకత లేదు కాబట్టి [ఋ] ప్రత్యేకవర్ణంకాదు.

దీర్ఘాచ్చు మీద ద్విరుక్తహల్లుగాని, ఓకారం తరవాత సంయుక్తహల్లు గాని శాసనభాషలో కనిపించవు. పదాదిన [ఙ, ఞ, ట, ణ, హ]లు వచ్చేవి కావు. పదాది ళకారం ఓకారానికి ముందు, పదాది ఱకారం అకారానికి ముందు మాత్రమే కనిపిస్తున్నాయి. రేఫతో సంయుక్తమైన /క, త, ద, ప, బ, మ, వ/లు మాత్రమే పదాదిన కనిపిస్తాయి. ఉదా: క్రొచ్చె, త్రాగిన, ద్రోవది, ప్రాలును, బ్రమన, మ్రాని, వ్రచ్చిన. ఱకారంతో సంయుక్తమైన / క, ప/లకు మాత్రమే పదాదిన ప్రయోగాలు దొరుకు

1. ఇవీ, ఈ తరవాత ఉదాహరించేవి ఏకాలానివో, ఏశాసనంలోవో, వాటివ్యుత్పత్తులేవో ఆ వివరాలన్నీ పదపట్టికలో చూడవచ్చు.

-తున్నాయి. ఉదా: క్ట్రొచ్చె, ప్టొలనాణ్టు. / క, గ, చ, జ, ట, డ, ణ, త, ద, న, ప, బ, మ, య, ఱ, ల, ళ, వ, స/లు అజ్మధ్యస్థానంలో ద్విరుక్తంగానూ అద్విరుక్తంగానూ కనిపిస్తాయి. అజ్మధ్యంలో అద్విరుక్తంగామాత్రమే కనిపించే హల్వర్ణాలు / ర, హ, ఌ/లు. అజ్మధ్యంలో రెండేసి హల్లులు కలిసిన సంయుక్తవర్ణాలు ఎక్కువగా ఉండేవి. ఎరువుమాటల్లో నయినా మూడేసిహల్లులుచేరిన సంయుక్త వర్ణాలు అజ్మధ్యస్థానంలో క్వాచిత్కంగానే ఉండేవి

తాలవ్యాచ్చులకు ముందున్న ప్రాచీనద్రావిడ *కకారం తెలుగులో సాధారణంగా చకారంగా మారేది. క్రీ. పూ 200 లకూ క్రీస్తుశకం మొదటి కొద్దిశతాబ్దాలకూ మధ్యకాలంలో ఈ తాలవ్యీకరణం జరిగి వుంటుందని బరో అభిప్రాయం.[2] మూలద్రావిడంలోనే ఈ మార్పు జరిగి వుంటుందని కోరాడ రామకృష్ణయ్యగారు[3], దక్షిణద్రావిడంనుంచి తెలుగు ప్రత్యేకభాషగా విడిపోయిన కాలంలోనో క్రీ.శ. 5వ శతాబ్దికి ముందో ఈ పరిణామం ఆరంభమై తెలుగు సాహిత్యదశకు రావటానికి ముందే పూర్తి అయివుంటుందని భద్రిరాజు కృష్ణమూర్తిగారు,[4] భావించారు. క్రీ. శ. 395-410 నాటి పెదవేగి శాసనంలోని చెఱ్ఱుఌవ, కమ్మురాఞ్చెరువ అనే మాటల్లోని 'చెఱువు'శబ్దం మూలద్రావిడపదం * కెఱయ్ నుంచి ఏర్పడ్డది. అంటే తాలవ్యీకరణం ఆనాటికే భాషలో పూర్తిగా స్థిరపడిం దనవచ్చు. క్రీ. శ. 3వ శతాబ్దినాటి ఒక ప్రాకృతశాసనంలో సంస్కృతంలోని 'కిరాత' శబ్దభవమైన చిలాత శబ్దం లభిస్తున్నది[5]. ఇటువంటి నిదర్శనలనుబట్టి ఈధ్వని పరిణామం మధ్యాంధ్రదేశంలో క్రీ శ. 3/4 శతాబ్దాల్లో ఆరంభమయిందని చెప్పగలం. కాని 'చేయు' ధాతు పూర్వరూపమైన *కేయు రూపాలు శాసనభాషలో క్రీ. శ. 8వ శతాబ్దివరకూ అక్కడక్కడ కనిపిస్తునే వున్నాయి. ముంజేరుశాసనంలో కేచిన (=కేసిన) అనేరూపం, కొత్తూరు శాసనంలో కేసి అనేరూపం. భైరవకొండశాసనాల్లో కేసిన, కేసిరి అనేరూపాలు, లభిస్తున్నాయి. అంటే ధ్వనిపరిణామం అప్పటికెప్పుడో పూర్తయినా

---

2. BSO(A)S 11.122-139, ముఖ్యంగా .126.

3. JVOI 15.76.

4. TVB § 1.11, esp. 1.18.

5. M.A. Mehendale, HGIP, Intro., p. xxiii and pp. 120, 122,

లేఖనసంప్రదాయంలో పూర్వరూపాలు చాలాకాలం నిలిచాయనుకోవాలి.

ప్రాచీనాంధ్రభాష ఏర్పడేనాటికే పూర్తయిన ప్రధాన ధ్వనిపరిణామాల్లో పదాది సరళవర్ణాలుండటం ఒకటి. అసలు మూలద్రావిడంలోనే పదాదిన సరళాలు లేవని బిషప్ కాల్డ్వెల్ వాదించాడు.[6] కె వి.సుబ్బయ్య,[7] టి బరో[8], భద్రిరాజు కృష్ణమూర్తి[9] గారలు పై వాదాన్ని సమర్థిస్తుండగా జూల్ బ్లాక్[10], గోదవర్మ[11], ఎ.మాస్టర్[12], ఎస్ కె. ఛటర్జీ[13]లు పదాదిసరళాలు ఉండేవని వాదించారు. ఈ శాసనభాషను పరిశీలించినప్పుడు పదాదిసరళాలుండేవనే వాదన అంత సమంజసంగా కనిపించదు. అందుకు ప్రధానకారణాలు ఆరు :

(1) క్రీ. శ. 7వ శతాబ్దికి ముందుకాలంనాటి స్పష్టవ్యుత్పత్తిగల దేశ్యపదాల్లో పదాదిన సరళవర్ణాలు కనిపించటం లేదు.

(2) సరళాది తద్భవాలు క్రీ. శ. ౮వ శతాబ్దినుంచీ అల్పాల్పసంఖ్యలో మాత్రమే దొరుకుతున్నాయి.

(3) శాసనభాషలో పరుషాది సరళాదిరూపద్వయంగల మాటలు ఏకకాలంలోనే కనిపిస్తున్నాయి. ఉదా. కుడావాడ : గుడివాడ ; ఖణ్డుగ : గణ్డుగ ; బాదిశమ్మఱ : పాదిశమ్మఱ, మొ.

(4) ఎరువుమాటల్లోని పదాదిసరళాలను పరుషీకరించిన నిదర్శనాలుకూడా శాసనభాషలో లేకపోలేదు. ఉదా. తుగ : దుక/దుగ, మొ.

(5) వ్యుత్పత్తినిర్ణయం నిష్కర్షగా చేయటం సాధ్యపడని గుఱంబు, గెల్చి వంటి నాలుగైదు మాటలు ఆధారంగా మూలద్రావిడంలోనే పదాదిసరళాలు ఉండేవనటం సమంజసం కాదు.

(6) పదాదిసరళాలున్న వ్యక్తినామస్థలనామాలు చాలా ఉన్నాయిగాని వాటి వ్యుత్పత్తి సందిగ్ధంగానే ఉంది.

సరళాదిపదాలు రెండు రకాలు. పదాదిపరుషాలనో వకారంవంటి ఇతరవర్ణాలనో సరళీకరించటంవల్ల ఏర్పడ్డవి మొదటిరకానివి వర్ణవ్యత్యయం కారణంగా సరళాదిపదాలైనవి రెండోరకానివి. ఈ రెండోరకానివి

---

6. CDL, pp. 138-139.
7. IA 38.39-221
8. BSO(A)s 9.711-722.
9. TVB § 1.55 and § 1.70-73esp.
10. Jules Bloch, 1A 48.194-195.
11. BSO(A)S 8.562.
12. BSO(A)S 9.1008.
13. 1L 14.9-15.

తిరుగా రెండు విధాలు: అద్విరుక్త సరళాదిపదాలు, సంయుక్తవర్ణాది పదాలు.

ఊనిక ప్రథమాక్షరం మీదినుంచి ద్వితీయాక్షరం మీదికి మారగా పురాణాంధ్రంలోనే వర్ణవ్యత్యయం జరిగి సరళాది పదాలు ఏర్పడ్డాయని కె వి సుబ్బయ్యగారి వాదం.[14] ఈ పరిస్థితిని ఎల్. వి. రామస్వామి అయ్యర్[15], ఎం. బి. ఎమెనో[16]గారలు కూడా పరిశీలించారు. ఈ ధ్వని పరిణామానికి ఎ. మాస్టర్ 'ప్రో-ఎన్థెసిస్' (pro-enthesis) అనే పేరు పెట్టేరు.[17]. వర్ణవ్యత్యయంతోబాటు అచ్సంకోచంకూడా (ఆ^{1}హాఅ^2 > హ అ^{1}అ^2 > హాఅ) అదేసమయంలో జరిగిందని భద్రిరాజు కృష్ణమూర్తిగారి అభిప్రాయం.[18] ఈమార్పువల్ల తెలుగులో పదాదిన / గ, డ, ద, వ, ర, ఱ, ల, ళ, ఴ/లున్న శబ్దాలు ఏర్పడ్డాయి. ఉదా. గారి, డగ్గుంబత్తి, దాని, వాస్తు, రెణ్డు, ఱేని, లేచి, ళోన, ఴచ్చు. ఈ శబ్దాల్లోని 'ళోన'కు పూర్వరూపమైన ఒళన ("సోఴమహారాజు ల్లోళన ఇన్నువోలి అణపోతులు"), ఴచ్చుకు పూర్వరూపమైన *అఴియు ధాతురూపం అఴిసిన అనేవి ఈ శాసనాల్లోనే లభిస్తున్నాయి. ఈ మార్పు శాసనభాషాకాలానికి చాలాముందే పూర్తయివుంటుంది

అచ్సంకోచ వర్ణవ్యత్యయాలవల్ల ఏర్పడ్డ పదాది సంయుక్త వర్ణాలకు క్రీ.శ. 4/5 శతాబ్దినుంచీ శాసనప్రయోగాలు లభిస్తున్నాయి. క్రీ.శ. 7వ శతాబ్దికే పదాది క్ట-, ప్ట-, వ్ట-లు క్రమంగా క్ర-, ప్ర-, వ్ర-,లుగా మారేయి. ఉదా. క్టొచ్చె: క్రొచ్చె; ప్టాన్దొఅంబు: ప్రాన్దొఱు; *వ్ట-: వ్రచ్చిన.

క్రీ. శ. 4/5 శతాబ్దినాటి (అఱు) తొఱ శబ్దం క్రీ. శ. 10 వ శతాబ్ది నాటి త్రోవకు పూర్వరూపం. అంటే ఆనాటికి సంయుక్తవర్ణగతమైన శకటరేఫ (మాధ్యమికరూపం *త్టోవ అని ఉండాలి) సాధురేఫగా పరిణమించిందని గుర్తించాలి.

పదాదిసంయుక్తవర్ణగతమైన సాధురేఫ క్రీ. శ. 12వ శతాబ్ది మధ్యకాలంలో రాలిపోయివుంటుందని భద్రిరాజు కృష్ణమూర్తిగారి అభిప్రాయం[19] శాసనస్థనిదర్శనాలనుబట్టి ఈమార్పు క్రీ.శ. 7వ శతాబ్దంలోనే ఆరంభమయిందని చెప్పవచ్చు. ఉదా. అయ్యవోళు, గొచ్చి, పోలమ, మాని. అయితే ఈమార్పు విరళంగా ఉండేది; చారిత్రక కాలంలో స్థిరపడలేదు.

---

14. 1A 38.209.
15. QJMS 22.448-80.
16. Lg. 21.191-192.
17. BSO(A)S 12.340-364.
18. TVB § 1.121-138.
19. Ibid., § 1.145.

పదాది య, వ, లు క్రమంగా క్రీ. శ. 5,8 శతాబ్దులనుంచే లేఖనంలో కనిపిస్తున్నాయి. ఉదా. యుళ్లలూరు, యలమ్మ; వకొట్టి, వుద్దిని. వర్ణవిధేయలేఖనంలో పదాది య, వ, లుండవు.

శాసనభాషలో పదమధ్య ప్రత్యయాత్మక గ, వ,కారాలు మారుపాటు పొందినట్లు నిదర్శన లున్నాయి. వీటిలో ఏమార్పు ఏ ప్రాంతంలో మొదలయిందో చెప్పటం సాధ్యంకాదు గాని ఇవి పరస్పరం క్రీ. శ. 11 వ శతాబ్దిలో మాత్రే యనటానికి సాక్ష్యాలున్నాయి. ఉదా.

(i) -గ- > -వ- : నాలుగు : నాలువు

(ii) -వ- > -గ- : దణ్డువు : దణ్డుగు

మూలద్రావిడ * ణకారం తెలుగులో నకారంగా మారటం క్రీ. శ. 7 వ శతాబ్దిలో మొదలై 9వ శతాబ్దికి పూర్తయింది. ఆనాటి రామేశ్వర స్తంభశాసనంలో అణతి, పని అనే రెండుశబ్దాలున్నాయి. క్రీ.శ. 9వ శతాబ్ది నాటి చెన్నరాయనిపల్లిశాసనంలో 'తన' శబ్దాన్ని 'తణ'గా రాసిన విలోమ లేఖనం కనిపిస్తుంది. కొణం వంటి శబ్దాల్లో క్రీ.శ. 11 వ శతాబ్దిలోకూడా ప్రాచీనణకారం లేఖనంలో కనిపించినా ఈ ధ్వనిపరిణామం 9 వ శతాబ్దికే పూర్తియిందనాలి.

క్రీ. శ. 7వ శతాబ్దిలో పల్నాటిసీమలో అజ్మధ్యడకారం ణకారంగా కొన్నిరూపాల్లో మారటం ఆరంభమయింది. ఉదా. కొడికిం : కొణెకి. ఈ మార్పు భాషలో విరళమే.

క్రీ. శ. 4/5 శతాబ్దినాటి పెదవేగిశాసనంలోని చెఌ్రుువ, కమ్బురాఌ్రురువ అనే మాటల్లో మొదటిదాంట్లో శకటరేఫను నిలిపి రెండోదాంట్లో మానీ వాడుకచేసినందువల్ల అప్పటికి చాలాకాలం మునుపే సాధుశకటరేఫలు రెండూ రేఫగా (/ర/) పర్యవసించాయని ఊహించవచ్చు. క్రీ.శ. 7,8 శతాబ్దుల నాటి ఇరుకుటూరు, చిట్టేరు శబ్దాల్లో శకటరేఫ తొలిగిపోయింది. 8 వ శతాబ్దినాటి పడమఱలూటి అనే శబ్దంలోని '-ఊరు' శబ్దంలో లేని శకటరేఫ అవతరించింది. రేఫఱకారాల భిన్నవర్ణత్వం క్రీ. శ. 7 వ శతాబ్ది నాటికే మధ్యాంధ్రదేశంలో నశించటం మొదలై మరోశతాబ్దంలోపుగానే

దేశవ్యాప్తంగా అల్లుకపోయిందనవచ్చు. అంటే అజ్మధ్యంలో శకటరేఫ సాధురేఫగా మారిందని అర్థం.

క్రీ. శ. 7వ శతాబ్దిలో మూలద్రావిడ *ళకారం తెలుగులో లకారంగా మారటం మొదలై 9వ శతాబ్దినాటికి పూర్తిగా అజ్మధ్యంలో ప్రత్యేకవర్ణత్వం కోల్పోయింది. 8వ శతాబ్దినాటి ధరణికోట శాసనంలో *ళకారం తొలిగిపోయిన రూపం కొలచి అనేది కనిపిస్తుంది. కృష్ణాగోదావరి మండలాల్లో క్రీ.శ. 7వ శతాబ్దినుంచీ మూలద్రావిడ *లకారం ఉండవలసినచోట్ల ళకారం నిలిపి రాసిన విలోమలేఖనాలు కనిపిస్తున్నాయి.ఉదా. అయ్యవోళు, కళర్, తళవర. అంటే *ళకారం ఆనాటికే అజ్మధ్యంలో లకారంగా మారిందని అర్థం.'

క్రీ.శ. 7వ శతాబ్దినాటికే అజ్మధ్య ఱకారం డకారంగా మారిందనటానికి నిదర్శన లున్నాయి. ఉదా కుడుచు, మొ.

వర్ణసమీకరణం కారణంగా అజ్మధ్యంలో ద్విరుక్తమైన [క, గ, చ, ట, డ, ణ, త, ద, న, ప, బ, మ, య, ఱ, ల, ళ, వ, స]లు ప్రాచీనాంధ్రభాషలో ఏర్పడ్డాయి. ఈ పరిణామం సాహిత్యం ఏర్పడటానికి ముందే జరిగిందని బరో[20], కృష్ణమూర్తుల [21] అభిప్రాయం. అయితే ఈమార్పు క్రీ.శ 4వ శతాబ్దికే వచ్చిందనటానికి శాసనాధారాలున్నాయి. ఈసమీకరణం రెండు విధాలు: (i). (హ)అహ-హ> (హ)అ-హహ. ఉదా. ఇచ్-చిన; (ii). (హ)ఆహ-అ>(హ)అహహ-. ఉదా. కొట్ట్-ఊరు. ఈ ధ్వనిపరిణామం మొదలైన తరవాత ఏడుశతాబ్దాలవరకూ ఈమార్పు కలగనిరూపాలు అక్కడక్కడి లేఖనంలో నిలిచాయి. ఉదా. పెర్దల్.

చారిత్రకకాలంలోనే ద్విరుక్తణకార ళకారాలుకూడా ద్విరుక్తనకార లకారాలుగా మారిపోయాయి. క్రీ. శ. 8వ శతాబ్దినాటి కొణ్ణశబ్దం 9/10 శతాబ్దికి కొన్నగా మారింది. క్రీ. శ. 10వ శతాబ్దిలోకూడా లేఖనంలో అణ్ణవంటి రూపం నిలిచినా మార్పు అప్పటికే పూర్తయిందనాలి. అజ్మధ్య ద్విరుక్తళకారం క్రీ. శ. 8వ శతాబ్దికే ద్విరుక్త లకారంగా మారింది. ఉదా. పళ్ళి : (రణ్డు) బల్లి.

భిన్నహల్వర్ణాలు అజ్మధ్యంలో సమీకరణం చెందగా అజ్మధ్యసంయుక్తహల్లులు (అహ^{1}హ^{2}అ) కొన్ని చారిత్రకకాలంలోనే ఏర్పడ్డాయి. అటు

---

20. BSO(A)S 11.129.

21. TVB § 1.179-180.

వంటి మార్పుల్లో ‘ఞ్చ’ అజ్మధ్యంలో ‘న్చ’గా మారటం ఒకటి. ఈ మార్పు క్రీ. శ. 9 వ శతాబ్దికే పూర్తయింది. ఉదా. పఞ్చిన : పన్చిన. ‘ళ్క’ ఆవిధంగానే క్రీ. శ. 7వ శతాబ్దినాటికి ‘ల్క’గా మారింది. ఉదా. పల్కిన. ఆకాలంలోనే సంయుక్త వర్ణగతమైన శకటరేఫ సాధురేఫగా మారింది. ఉదా. తూఱ్పు : తూర్పున. ‘న్ఱ’ అప్పుడే ‘న్ద, ణ్డ, ణ్డ్రి’ లుగా మారటం జరిగింది. ఉదా. ఇన్ఱు : ఇన్దుఱ; తాన్ఱికొన్ఱ : కొణ్డ; పణ్ఱెణ్డు. ‘ళ్ప’ క్రీ. శ. 9 వ శతాబ్దంలో ‘ల్ప’గా మారింది. ఉదా. వెళ్పు : వెల్పూరు సంయుక్త వర్ణగతమైన సాధురేఫ క్రీ. శ. 9 వ శతాబ్దినుంచి మీది హల్లుతో కలిసినప్పుడు వర్ణసమీకరణం చెంది అజ్మధ్యద్విత్వపరహల్లుగా మారింది. ఉదా. ఉప్పుఱటూరు : ఉప్పుటూరు.

పదమధ్యాచ్చులోపం వల్ల అజ్మధ్యంలో సంయుక్తవర్ణం ఏర్పడటం క్రీ. శ. 11వ శతాబ్దిలోనే జరిగింది. దీపశబ్దభవమైన *దివియనుంచి ఏర్పడ్డ దివ్య, దీవ్య శబ్దాలు నాటి శాసనాల్లో దొరుకుతున్నాయి. తిక్కనకవితలోని ‘దివ్వ్యాఱుపు’ వంటి ప్రయోగాలు 12వ శతాబ్దికి ఈ మార్పు పూర్తయిందనటానికి నిదర్శనాలు.

అర్థభేదం లేకుండా ప్రథమాక్షరంలో హ్రస్వదీర్ఘాచ్చులతో రూపాంతారాలున్న జంటమాటలు కొన్ని శాసనభాషలో లభిస్తున్నాయి. ఇవి రెండు రకాలు: (1) ఇందువల్ల అక్షరసంఘటనలో మార్పురానివి. ఉదా: ఎమ్బది: ఏమ్భది, కున్తుఱ్: కూన్తుఱు, మిన్ద: మీన్ధు; (2) హ్రస్వాచ్చుమీద ద్విరుక్త హల్లుగాని దీర్ఘాచ్చుమీద అద్విరుక్త హల్లుగాని ఉండేది. ఉదా. క్రోచె: క్రొచ్చె, జూవి: జువ్వి. ద్వితీయాక్షరంలో హ్రస్వదీర్ఘ భేదమున్నా అర్థభేదంలేని పదాలు కొన్ని లభిస్తున్నాయి. ఉదా. కళర్ : కళార్. ఈ జంటవల్ల ‘కలవారు’ నుంచి అర్వాచీనకాలంలో ‘కలారు’ అనే రూపం ఏర్పడ్డదనే మన వ్యాకర్తల విశ్వాసం ప్రామాదికమని తెలుస్తుంది.

చాలా ప్రాచీనకాలంలోనే ఆర్యభాషా ప్రభావంవల్ల పరుష సరళాలకు ముందు వర్గపంచమాక్షరానికి బదులుగా అనుస్వారం వాడటమనే సంప్రదాయం తెలుగులోకి వచ్చింది. క్రీ. శ. 4వ శతాబ్ది నుంచీ ఈ రెండు పద్ధతులూ పదాంశాల్లో, పదాంశావధుల దగ్గరా, పదాంతంలోనూ పర్యాయోపయోగంలో ఉండేవి. ఉదా: (i) పదాంశంలో : పణ్టూర, కంగూర: కఙ్గూర; (ii) పదాంశావధి దగ్గర: విలెంబలి, చెఞ్చెఱువ; (iii) పదాంతంలో: ప్రవర్తమానం. సంప్రదాయ వ్యాకరణాలు స్పష్టంగా నిషేధించక

వోయినా వండితలోకం దోషంగా పరిగణించే పంక్త్యాది అనుస్వార లేఖనం క్రీ.శ. 7వ శతాబ్దినుంచే కనిపిస్తుంది. ఉదా. పులో-ంబున, సిద్ధీశ్వర-ంబున. అనుస్వార పరసవర్ణాదేశాల్లో ఏది అధికోపాదేయమో తేల్చుకోలేక ఒకే పదంలో రెండూ ఉపయోగించిన సందర్భాలూ ఏదో ఒకటి రాయబోయి తప్పుగా రాసిన సందర్భాలూ శాసనాల్లో దొరుకుతున్నాయి. ఉదా. (i) రెండూ వాడినవి: నాంణ్డు, వేళుగుంణ్డ; (ii) తప్పుగా రాసినవి: నామధేయింబు (=నామధేయున్బు), పంనస (=పన్నస), చిమ్బుర్ (=చిన్తూర్/చింతూర్), సజ్వత్సరంబు (=సంవత్సరంబు), మొ. క్రీ. శ. 4వ శతాబ్ది నుంచీ అనుస్వారం వాడుకలోకి వచ్చిందనీ, ఆ వాడుక 7, 8 శతాబ్దుల నాటికి స్థిరపడిపోయిందనీ చెప్పవచ్చు.

మొత్తంమీద క్రీ. శ. 1100 వరకూ అనుస్వారోపయోగంకన్నా పరసవర్ణ లేఖనమే ప్రచురతరంగా ఉండేది. ఆ తరవాత అనుస్వారమే ఎక్కువ వాడుకలోకి వచ్చినా పూర్వమర్యాద పూర్తిగా తొలిగిపోలేదు. అనుస్వారం వాడుక /జ, మ/లకు బదులు బహుళంగా, ఞ కారానికి బదులు సమవ్యాప్తిలో, /ణ,న/లకు బదులు విరళంగా ఉండేది. ఇది దేశ్యశబ్దాల్లో పరుష సరళాలకు ముందు, తద్భవాల్లో /ణ,వ/లకు ముందు కూడాను, తత్సమాల్లో మహాప్రాణాలకూ య, శ, స, హ, లకు ముందున్నూ ఉండేది.

అర్ధానుస్వారానికి ప్రత్యేకలిపిసంకేతం లేదు. మొదట బిందువుగా, తరవాతసున్నగా పరిణమించిన ఒకే సంకేతాంశం పూర్ణార్ధబిందువులు రెంటినీ సూచించేది. ఛందోలక్షణాలమీద ఆధారపడి కొన్నిసమయాల్లో అర్ధానుస్వారాన్ని పునరుద్ధరించటం సాధ్యమవుతుంది. అనుస్వారానికి ప్రత్యామ్నాయంగా పరసవర్ణాదేశం జరిపిన సందర్భాల్లోకూడా ఛందోగతినిబట్టి అర్ధానుస్వారపునరుద్ధరణ సాధ్యమవుతూనే ఉంది. అర్ధానుస్వారం అంటే పూర్వాచ్చుకు ఆనునాసిక్యమనే అర్థం. ఉదా. ప్రభుం బణ్డరంగుం బణ్చిన....పణ్డ్ఱెణ్డుం గొని....వేంగినాణ్టిం... (A81.4-6:848) వంటి పద్యశాసనాలను "*ప్రభుఁ బండరంగుఁ బణ్చిన.... వేఁగినాఁటిఁ" అనే చదవాలి; లేకపోతే గణభంగం. "గవ్వణంబ్....కొట్టంబుల్....(A81 3,6:848) అనే చోట "గవ్వణమ్.... కొట్టముల్...." అనే పఠించాలి; లేదా ఛందోభంగం. దీర్ఘంమీద సాధ్యపూర్ణం లేదంటారు వైయాకరణులు. కాని శాసనభాషలో ....కూంతు సరియ పోల్వం గాంతలెంద్దు (A136.11:1065) అనే ప్రయోగం దొరుకుతున్నది. "వీండె ఖలుండు దతుఁడను వీఁటిడి పాఱుఁడు..." మొదలైన

నన్నెచోడ ప్రయోగాలను అనుసంధించినప్పుడు మాండలికంగా నయినా ప్రాచీనాంధ్రంలో ఈ పరిస్థితి ఉందని చెప్పవలసి వుంటుంది.

బిందువుమీది పరుషసరళాలను ద్విరుక్తంచేసి పూర్ణబిందువును, చేయక ఖండబిందువును, పూర్వులు నిరూపించేవారు. అయితే ఈ లేఖనసంప్రదాయం ప్రాచీనాంధ్రంలో నియతంగా లేదు. ఉదా. (i) పూర్ణబిందువే ఉండవలసినా మీదిహల్లు అద్విరుక్తంగా ఉండేది : పణ్డురంగు, బింకమ్; (ii) ఖండబిందువుకు అవకాశం లేకపోయినా ద్విత్వహల్లు రాసేవారు: సామంత్త-, ఎత్తించ్చె.

అర్ధానుస్వారం తత్పూర్వాచ్చుకు అనునాసికోచ్చారణ సూచకమని కేతన చెప్పినమాటలనుబట్టి భావించాలి[22]. అంతకు మించిగాని అందుకు విరుద్ధంగాగాని నిదర్శనాలు లేవు. ప్రత్యామ్నాయోపయోగం కారణంగా అనుస్వారం అనునాసికవర్ణాలకు పర్యాయసంకేతమేగాని ప్రత్యేకవర్ణం కాదని చెప్పవచ్చు.

సంధిలో పదాంతాత్తు లోపించటం క్రీ.శ. 9/10 శతాబ్దినుంచీ కనిపిస్తుంది. క్రీ.శ. 6వ శతాబ్దిలో పదాంతాత్తు నిలిచినట్లు, 7వ శతాబ్దినుంచి అత్తుమీద యడాగమం జరుగుతున్నట్లు, నిదర్శనాలు దొరుకుతున్నాయి. ఉదా. (i) సంధికి : ఇడ్డట్లు (=ఇడ్డ+అట్లు); (ii) యడాగమానికి: కలయన్త (=కల+అన్త); (iii) సంధిలేమికి : పన్నస ఇరవది. కొన్నిసమయాల్లో అత్తుమీద వడాగమం వస్తుండేది. ఉదా. ఎఱ్ఱ-వుమ్మ్రయును.

ఇత్సంధి ప్రాచీనమేగాని క్రీ. శ. 9/10 శతాబ్దివరకూ వికల్పంగా ఉన్న ఇత్తుమీది యడాగమం తరవాతికాలంలో బహుళమయింది. ఉదా. (i) సంధికి: శ్రీకెల్లన్ (=శ్రీకి+ఎల్లన్); (ii) యడాగమానికి : ఇరవదియాదినాల్కు (=ఇరవది+ఆది నాల్కు); (iii) సంధిలేమికి: ఇరుపటియది-ఏను.

ఉత్సంధి మొదటినుంచీ బహుళంగానే ఉండేది. క్రీ. శ. 7వ శతాబ్ది నుంచీ ఉత్తుమీద యడాగమం కనిపిస్తూ, ఈ ఆగమం 11వ శతాబ్దికి బహుళవ్యాప్తిలోకి వచ్చింది. అంటే ఉత్సంధి నిత్యంకాకపోగా వైకల్పికంగానే ఉండేదని గుర్తించాలి. ఉదా. (i) సంధికి: ఊడ్లందు (=ఊడ్లు+అందు); యడాగమానికి : వారు-యిఱ్లకాను(=వారు+ఇఱ్లకాను); సంధిలేమికి : రేనాణ్డు-ఏళన్.

---

22. ఆంధ్రభాషాభూషణము, పద్యాలు 30,56,57.

హల్లుకు ముందుకూడా పదాంతాచ్చులు లోపించటం విరళంగా ఉండేవి. ఉదా. అన్వారు (=అను+వారు), నల్తుముడ్లు (=నలు+తుముడ్లు). ఈ హలంత శబ్దాల చివర అజాగమం ఏర్పడలేదనటమే ఎక్కువ శాస్త్రీయమేమో. ఏకాక్షర ధాతువుల తుదిహల్లుకు అచ్చులముందు క్రీ. శ. 7వ శతాబ్దినుంచీ ద్విరుక్తత కనిపించేది. ఉదా. అన్నేణ్టన్ (=అన్+ఏణ్టన్).

గసడదవాదేశం మొదట వైకల్పికంగాను, క్రీ. శ. 8–11 శతాబ్దాల మధ్యకాలంలో నిత్యంగాను, ఉండేదనవచ్చు. కాని డాదేశానికి శాసనస్థ నిదర్శనాలు దొరకలేదు. ఉదా. (i) సంధికి: ఆణతి-గాను, స్థితి-దప్పి, పణి-సేసిన, ఏను-వుట్లు; (ii) సంధి లేమికి: రెండు—తోటలు, ఆడ్లు - పట్లు. ఈ ఆదేశం సంప్రదాయవ్యాకరణాలు చెప్పినదానికన్నా ఎక్కువ వ్యాప్తిలోనే ఉండేవి. తత్సమాల్లో, ద్రుతాంతాలమీదా, విశేషణాలమీదా, క్త్వార్థకాలమీదా, సమాసగత సంవృతాక్షరాల్లో, గసడదవాదేశం జరిగేది. ఉదా. (i) తత్సమాల్లో: కలయంత - గాలంబుగ, ఔజెయేశ్వరంబు - గలసనివ్వణహానంబు, విత్తుపట్టు - ప్రసాదఞ్చేసి; (ii) ద్రుతాంతాలమీద: నాలును-వుట్టు, కట్టె - సూరె, ఇన్దు-ప్రత్యక్షబ యన్నన్, పసుల-సంపిన; (iii) విశేషణాలమీద: ఇరు-వుట్టి; (iv) క్త్వార్థకాలమీద: పొంది-గాని; (v) సంవృతాక్షరాల్లో: అయ్య్-వోళు, నిడుం-గట్ట, దమ్మ్-వురంబున. అయితే మొత్తంమీద శాసనభాషలో ఈ ఆదేశంగల రూపాల సంఖ్య విరళమే.

ద్రుతం అన్నది ప్రత్యయాంతంలోని అనునాసికవర్ణమేగాని మరొకటి కాదు. ద్రుతసంధి క్రీ.శ. 6-9 శతాబ్దుల మధ్యకాలంలో వైకల్పికంగానే ఉండేది. కాలక్రమాన ఇది బహుళమయిందే గాని 11వ శతాబ్దిలో కూడా నిత్యసంధి కాలేదు. కాని క్రీ. శ. 9, 10 శతాబ్దాల్లోని పద్య శాసనాల్లో మాత్రం ఈ సంధి నిత్యంగానే ఉండేది. ద్రుతాంతాల మీది పరుషాలు సరళాలుగా మారటమనే ఈ సంధి పదిరకాలుగా కనిపిస్తుంది. ఉదా. (i) ద్వితీయాంతాల మీద: దీని—గాచినవారు, పొఱ-జమ్పినవాన్డు; (ii) తృతీయాంతాల మీద:వైదుంబుళచేతం-బట్టం కట్టబడి; (iii) చతుర్థ్యంతాలమీద: నాకు-బణిసేసిన; (iv) సప్తమ్యంతాల మీద: సుద్ద పక్షబున-బఞ్చమియు; (v) సముచ్చయంమీద:పడ్డెణుం-గొణి, గుడ్లుం-ప్రాకారంబు; (vi) అన్నంతక్రియలమీద:కట్ట-బడిన; (vii) భూతకాలిక సమాపక క్రియలమీద: కట్టించెం-గ్రమబున; (viii) విధ్యర్థకక్రియలమీద: చేయవలయుం-గాన; (ix) విశేష

-ణాలమీద: నిణ్డు-జెఱువున; (x) అవ్యయాలమీద: నేల యెల్లం-గావంబూని. ద్రుతసంధి జరగని సందర్భాలు లేకపోలేదు. ఉదా. పాఱకు-కుణ్డికాళ్ళుళ, వులోంబున-చెఱువు పడుమాటికోటన్, చేరమఙ్గలమ్బున - తొణ్టుకొణ్డన్, ఏణ్టన్-పళ్లినాణ్టి.

క్రీ. శ. 7వ శతాబ్దినుంచీ ద్రుతంమీద యడాగమ, వడాగమాలు కూడా కనిపిస్తాయి. అంటే ఆనాటినుంచీ పదాది య,వ,లు వాడుకలో ఉన్నాయని గ్రహించాలి. ఉదా. (i) యడాగమం: పఞ్చమియు-యావెత్యవారంబు, తురుమర విషయంబు-యేళువారి, పడుమట - యేడువుట్లాడ పట్టును; (ii) వడాగమం: ఇఙ్లకా-వెఱుగువారు, పోటున-వకొట్టి, రట్టగుడియు-వుద్దిని. ప్రథమాంతశబ్దాలమీదకూడా పదాదియకారాన్ని నిలిపి విసంధిపాటించటం ప్రాచీనకాలంలో (7వ శతాబ్దిలో) ఉండేది. ఉదా. సంవత్సరమ్బుళ్-యేనగునాణ్డు.

తత్సమశబ్దాలకు తెలుగుపద్ధతిలోను, తెలుగుమాటలకు సంస్కృతపద్ధతిలోను, సంధిచేయటం అక్కడక్కడ కనిపిస్తుంది. ఉదా. (i) నీలీశ్వర(=నీల + ఈశ్వర > నీలేశ్వర); (ii) మన్చ్యణ్ణ (=మన్చి + అణ్ణ > మన్చణ్ణ/మన్చియణ్ణ).

ప్రత్యయపరకత్వంలో ప్రాతిపదికల్లో వచ్చే మార్పులన్నీ పదమధ్యసంధులే అయినప్పటికీ, అటువంటిమార్పులను ఆయాప్రాతిపదికల్ని చర్చించేటప్పుడే ప్రస్తావించటం జరిగింది. సమాసగతసంవృతాక్షరాల్లోని రేఫ ఱకారంగా మారటం ఒక ధ్వనిపరిణామమేగాని ఇది వర్ణభేదకం కాదు. ఉదా. పణ్డ్ఱెణ్డు (=పన్/పణ్-రెణ్డు), విట్ఱజుల(=విట్ + రజుల), కొణ్డ్ఱు(=కొణ్-డు-రు). 'వాండ్రు'వంటి శబ్దాల్లోలాగా రేఫకుముందు డకారాదేశం రావటం, మూర్ధన్యపరకత్వంలో రేఫను ఱకారంగా పలకటం (విట్ఱజుల-లో లాగా), ఈ సంధిలోని విశేషాలు. వీటినిబట్టి క్రీ.శ. 9వ శతాబ్దిలో ఱకారానికి స్పర్శధ్వనిలక్షణం ఉండేదని, 'డ-ఱ'లకు (లేక, [*న-ద]లకు) స్పృష్టోష్మలక్షణాలుండేవని, ఊహించవచ్చు.

క్రీ.శ. 4/5 శతాబ్ది నాటికే పదాంతసంవృతాక్షరగతాలైన -న,-మలు వకారంలో మేళవించాయి. ఉదా. కమ్బురాఞ్చెరువ, చెఞ్చెఱువ. క్రీ. శ. 7వ శతాబ్దినాటి ఉదకపూర్వ్వఙ్జేసి అనే పదబంధం సంవృతాక్షరగత పదాంతమవర్ణం కంఠ్యానునాసికంగా మారిందనటానికి నిదర్శనం.

1

క్రీ. శ. 11వ శతాబ్ది వరకున్న ప్రాచీన శాసనభాషలో 1882 విభిన్న విశేష్యపదాలు లభిస్తున్నాయి. వాటిలో 573 దేశ్యాలు; 211 తద్భవాలు; 424 తత్సమాలు. మహద్వాచక విశేష్యాల్లో చాలావరకు లింగబోధక ప్రత్యయాలు లేనివే. ఉదా. తలవరి, మన్చ్ఛ్రేణ్ణి, రాజు, కమ్మరి, కొడుకు, మొ. కొన్నిమాటలు ప్రథమైకవచనప్రత్యయ సహితంగానూ రహితంగానూ కనిపిస్తున్నాయి. ఉదా. (i) దేశ్యాలో: గణ్డ, గణ్డ-ణ్డు; (ii) తద్భవాల్లో: బోయ, బోయ-ణ్డు; (iii) తత్సమాల్లో: పాతకు, పాతకు-న్ఱ్. ప్రత్యయ సహితంగా ఉన్న మహద్విశేష్యపదాలు విభిన్నప్రత్యయరూపాలతో కనిపిస్తున్నాయి. ఉదా. ధనంజయు-ఱు, ఉత్తమోత్తము-న్ఱు, వా-ణ్డు, సంయుక్తు-ణ్ఱ్, కుళ్ళమ్మ్రన్. వీటిలో '-న్' అనేది అత్యంతప్రాచీనమూ, బహుశా తమిళంనుంచి సంక్రమించిదీ కావచ్చు. '-న్ఱు' అనే మహదేకవచనప్రత్యయం క్రీ. శ. 7వ శతాబ్ది నాటికి '-ణ్డు' గామారింది. (కానీ లేఖనసంప్రదాయంలో 10వ శతాబ్ది వరకూ -న్ఱు నిలిచింది). ఈమార్పు 8వ శతాబ్దికే పూర్తయింది. పద్యశాసనాల్లో ఇది వైకల్పికంగా '(డు'గా మారింది. '(' కు పూర్వాచ్చుకు అనునాసిక్యమని అర్థం. '-న్ఱు' చేరిన దేశ్యపదాలసంఖ్య అల్పాల్పం. తత్సమ తద్భవపదాల్లో ఈప్రత్యయం చేరినప్పుడు పదాంతాత్తు వైకల్పికంగా ఉత్తుగా మారేది. ఉదా. ఓజ-న్ఱు, ఉత్తమోత్తము-న్ఱు. హల్పూర్వానునాసికలోపం సంప్రదాయంగా ఉన్న కన్నడప్రభావంవల్ల ధనంజయు-ఱు వంటి రూపం ఏర్పడివుండవచ్చు. మూలద్రావిడంలోని మహదేకవచనప్రత్యయం '-*న్ఱ్' గా ఉండి దక్షిణద్రావిడంలో *అకారలోపం పొందిందని బరో అభిప్రాయం. మూలద్రావిడంలోని '*-న్ఱ్ /-న్త్' అనే ఈ ప్రత్యయం దంతమూలీయోచ్చారణతో '*న్-త్'గా ఉండేదని, దీంట్లోని '*త్'వర్ణం అమహదేకవచన శబ్దమైన '*అతు-'కు సంబంధించిందనీ ఎమెనో ఆశయం.[23] బహువచనప్రత్యయం చేరినప్పుడు మహదేకవచనప్రత్యయం లోపించటం సర్వసాధారణం. ఈ లక్షణాన్ని పురస్కరించుకొని కుస్తుఙ్, కుస్తుల్ అనే శబ్దాలను పరిశీలించినప్పుడు, అమహద్వాచకమైన కుస్తుఙ్ శబ్దంలోని '-ఙ్' ప్రత్యయం ఏకవచనబోధకమనే భావించవలసి వుంటుంది. ద్రావిడభాషల్లోని లింగబోధక ప్రణాళిక నిర్దుష్టంకాదు కాబట్టి ఈవిధంగా వ్యాకరించటం సమర్థనీయమే.

అమహత్తుల్లోకూడా ప్రథమైకవచనప్రత్యయరహితమైనవీ, రహిత సహితరూపాలు రెండూ ఉన్నవీ, కనిపిస్తాయి. ఉదా. వేపుర, పణ్టార,

23. M. B. Emeneau, Kolami, A Dravidian Language, § 10.15.

కొట్టూరు, అఱుతొంఱు, తాన్తికొన్ట, దత్తి, నేల, అణతి వంటి ప్రత్యయ రహితరూపాలే అధికసంఖ్యాకాలు. ప్రత్యయాలు చేరిన, చేరని, రూపాలు రెండూ ఉన్నవి కొన్ని. ఉదా. (i) దేశ్యాల్లో: ఇల్లు, కో-యిలము; కుంచ్చ, కుంచ్చ-ము; తువతొఱు, ప్టాన్దొఱ-ంబు, రామడు, మడు-వు; మోదొ-Φ-లు, మొద-వు-లు (ii) తద్భవాల్లో: దణ్డు, దణ్డు-వ్; పల, పల-ము (iii) తత్సమాల్లో: ద్రమ్మ, ద్రమ్మ-ము; మానిక, మానిక-ము. '-ంబు,-వు' ప్రత్యయాలతో వాటి రూపాంతరాలతో కొన్నిమాటలు కనిపిస్తాయి. ఉదా. నాగ-బు, కొట్ట-ంబు-న, చే-న్-ఇ, గోత్ర-ం-ణ, దేశ-ము, పురస్సర-ం. ప్రసాద-Φ-చేసిరి, అచ్చ-వ్వు-ఁ. సాసన-వు, పరియారు-వు, కరన-మ్ము-న, మొ.

పై నిదర్శనాలనుబట్టి '-వు' ప్రత్యయం ఎరువుమాటలమీద మాత్రమే వచ్చేదని, అది క్రీ.శ. 8వ శతాబ్దినుంచి మాత్రమే కనిపిస్తుందని, చెప్ప వచ్చు. కొన్నిమాటలు '-ము,-వు' ప్రత్యయాలు రెంటితోనూ లభిస్తున్నాయి. ఉదా పరియార-ము: పరియారు-వు, ప్రాకారంబు: ప్రాకారు-వు, శాసన-ంబు: సాసన-వు. వీటినిబట్టి '-వు' ప్రత్యయం చేరినప్పుడు ప్రాతిపదిక చివరి అత్తు బహుళంగా ఉత్తుగా మారేదని చెప్పవచ్చు. బిందురహిత '-బు' ప్రత్యయం లేఖకదోషమో పాఠకదోషమో కావచ్చు. '-ంబు' ప్రత్యయమే అమహదేకవచనంగా ఉండి క్రీ. శ. 7వ శతాబ్దికి ఎరువుమాటల్లోను, 8వ శతాబ్దికి దేశ్యపదాల్లోను, '-మ్/-ము'గా మారింది. 'ము' ప్రత్యయాన్ని అప్రతిహతంగా వాడటం క్రీ.శ. 7వ శతాబ్దికే స్థిరపడింది. '-ంబు' [మ్బు] వర్ణసమీకరణంవల్ల క్రీ. శ. 9వ శతాబ్దికే '-మ్ము'గా పరిణమించింది. 'చే-ను, కొల-ను' వంటి శబ్దాల్లోని '-ను' ప్రాతిపదికలో భాగంకాదు. అది '-ము' ప్రత్యయరూపాంతర మనవచ్చు. వీటికికూడా ఇతర ముప్రత్యయాంతాలకు లాగానే '-ను' చేరిన, చేరని, బహువచన రూపాలుండటం ఒక కారణం. 'కెయమ్/కెయన్, కుళమ్/కుళన్'వంటి పర్యాయరూపాలు తమిళంలోకూడా కనిపించటం రెండో కారణం.

ప్రాతిపదికమీద '-రు'ప్రత్యయంచేరి మహన్మహతీ బహువచనరూపం ఏర్పడుతుంది. అప్పుడు తత్సమశబ్దాల్లో ప్రాతిపదిక చివరి అత్తు ఉత్తుగా మారుతుంది. ఉదా. (i) దేశ్యాల్లో: ఎవ్వ-ర్, వా-రు, వేవు-రు; (ii) ఎరువు మాటల్లో: దేవ-ర,[24] మల్లు-ర, మలిను-ర్, సంయుక్తు-ర్. పై వాటి

24. దేవ-ని-కి, దేవ-ర-కు అనేరూపాలను పోల్చిచూస్తే ఇక్కడి రేఫ బహువచన ప్రత్యయమని స్పష్టమవుతుంది.

లోని చివరిమూడు రూపాలూ గమనార్హాలు. కొన్ని సందర్భాల్లో మహదేకవచనంమీద అమహత్తుల్లోలాగా '-రు' ప్రత్యయంచేరి బహువచనరూపం ఏర్పడటం కద్దు. ఉదా. వా-ణ్డ్-ఱ్, పదు-న్బ్-ఋ, ఇరువ-ణ్డ్-ర-ఱు. వీటిలోని శకటరేఫ ఉచ్చారణవిధేయంగా రాసే ప్రయత్నఫలితం. పై శబ్దాలను కన్నడంలోని 'అవ-న్, అవ-న్ద్-ఇర్, అళియ-న్ద్-ఇర్, మగ-న్ద్-ఇర్, తాయ్వ్-ఆర్' వంటి మాటల్తో పోల్చినప్పుడు ఈ విధానం విరళంగానైనా ఇతర ద్రావిడభాషల్లో ఉందని గుర్తించగలం. ఇదే లక్షణం 'చే-ను-లు/చే-లు'వంటి చోట్లకూడా కనిపిస్తుంది.

మహదమహత్సాధారణమైన బహువచనప్రత్యయం '-లు.' (ఇది గాక అప్రాణివాచకాల్లో మాత్రమే కనిపించేది '-కు/-గు'. ఇది '-లు' ప్రత్యయానికీ ప్రాతిపదికకూ మధ్యలో వస్తుంది). ఇందుకు కొన్ని శాసనస్థనిదర్శనాలివి. ఉదా. (i) ప్రాణివాచకాల్లో: అణపోతు-లు, ఆచార్-లు, కన్న్య-ళ్-అను, తపసు-ల్-అకు, బో-ఱు, మంగడ్-ల్-అ, రాజు-ల్గ్-అ; (ii) అప్రాణివాచకాల్లో: అడ్-లు, అజ్-ళ్-అ, గుళ్-ఱు-వు, గ్రామం-కు-ల్-అ, రేం-గు-ల్-అ. చివరి రెండు మాటల్లోని '-కు,-గు'లు పునరుక్తంగా వాడినవే. '-ఱు' పూర్వరూపం; '-లు' తరవాతిరూపం.

బహువచనప్రత్యయం చేరినప్పుడు ప్రాతిపదికాంతంలో కొన్ని ముఖ్యమైన మార్పులు జరిగేవి. ఇవి ముఖ్యంగా అయిదురకాలు: (i) ప్రాతిపదిక చివరి '-అ,-ఇ,-ఉ'లు లోపించి సంయుక్తవర్ణాలేర్పడటం. ఉదా. (i) '-అ' లోపం: మఱున్తుల్లు, కఞ్చుగార్లు, పెగ్గడ్లు; (ii) '-ఇ' లోపం: గుడ్లు, కోమట్లు; (iii) '-ఉ' లోపం: ఏణ్డ్లు, నంజుడ్లు. (2) ప్రాతిపదిక చివరి అచ్చుతో బాటు దానికి ముందున్న 'ణ,ఱ,య,వ'లుకూడా లోపించటం. ఉదా. (i) ణలోపం: బ్రాహ్మ-ϕ-ల; (ii) ఱలోపం: కూన్తు-ϕ-లువ్; (iii) యలోపం: బో-ϕ-ళ్, వ్రా-ϕ-లు, వే-ϕ-ల్; (iv) వలోపం: మోదో-ϕ-లు, గురు-ϕ-లు. (3) ప్రాతిపదిక చివరి అ, ఇకారాలు ఉకారంగా మారటం. ఉదా. (i) -అ>-ఉ: దేవు-లు. ఈ మార్పు ఎరువుమాటల్లో మాత్రమే నిత్యంగా జరుగుతుండేది (4) ప్రాతిపదిక చివరి-ముప్రత్యయలోపంతో బాటు తత్పూర్వస్వరానికి దీర్ఘతరావటం. ఉదా. కుంచ-ϕ: కుంచా-లు. ఈమార్పు క్రీ.శ. 11వ శతాబ్దిలోనే కనిపిస్తుంది. ఇదే విధమైన మార్పు అదేకాలంలో ఏకవచనరూపాల్లోకూడా వచ్చింది. ఉదా. భోగా-నకు, నరకా-నం, నిమిత్యా-న, రాజ్యా-నయు. (5) ప్రాతిపదిక చివరి అచ్చు

లోపించి తత్పూర్వహల్లులు బహువచన ప్రత్యయంతో కలిసినప్పుడు గుణాత్మకంగా ఆరురకాలమార్పులు వచ్చాయి ఉదా. (i) రేఫ డకారంగా, శకటరేఫగా మారటం: (అ) ఊడ్లందు, వడ్ళ, వడ్లు; (ఆ) పుట్టనూళ్లు, అచాళ్లు; (ii) శకటరేఫ డకారంగా మారటం: అడ్లు, మఱుతుడ్లు; (iii) డకారం ళకారంగా మారటం: గుళ్లువు, రట్టగుళ్ళు; (iv) ద్విరుక్తటకారం అద్విరుక్తం కావటం: పుట్లు, పుట్ళు, ముట్లు, ముట్ళు, భట్లు (ఇది సార్వత్రికమైనా సంప్రదాయవ్యాకరణాల దృష్టి కెక్కకపోవటం ఆశ్చర్యమే); (v) లకారం డకారంగా మారటం: మంగడ్ల; (vi) నకారం జకారంగా మారటం: ప్రమాంకుల [ప్రమాజ్కుల], రేంగుల [రేజ్గుల].

మహద్వాచకశబ్దాల ద్వితీయాది విభక్త్యంగం మూడు రకాలుగా ఉండేది. ఉదా. (1) ధాతువు, (బంధుత్వబోధకాలైన '-అయ్య'వంటి పదాంశం)/బహువచనలకారం, విభక్తిప్రత్యయం, క్రమంగా చేరి ఏర్పడ్డవి: పాఱు-శ; (2) ధాతువు, ఏకవచనసూచకమైన పదాంశం '-(న్)ఇ/-న/ϕ'/బహువచన లకారం, విభక్తిప్రత్యయం, క్రమంగా చేరి ఏర్పడ్డవి: గోత్రి-ని-కి, భీము-న-కు; (3) రెండోరకంలోలాగానే ఉండి బహువచనసూచకంగా రేఫ గలవి: వా-ర్-ఇ-కి. అమహత్తుల ద్వితీయాదివిభక్త్యంగంకూడా మూడు రకాలు. ఉదా. (1) ధాతువుమీద '-పఱు' వంటి స్థలవాచకపదాంశమూ, దానిమీద ఏకత్వసూచకమైన '-న/ϕ' అనేపదాంశమూ / బహువచన లకారమూ, ఆతరవాత విభక్తిప్రత్యయమూ కలవి: ఊర్-ϕ-ఇ, కొరవి-ϕ-క్, లింగా-ϕ-న-కుం; (2) ధాతువు,'-ము/-వు,-న/ϕ/-ను'/ బహువచన లకారం, విభక్తి ప్రత్యయం, వరసగా ఉండేవి: కొట్ట-ంబు-న, ధమ్మౌ-వు-ల్-అ; (3) ధాతువు తరవాత ఆదేశాగమాత్మకా లయిన 'త,ట,ణ్డ/ఇ/ϕ, బహువచనలకారం, విభక్తిప్రత్యయం, వరసగా ఉండేవి: ఏణ్-ట్-అ-న్, నూ-ట్-అ, నూట్-ంటి-కి, విత్పట్-తి-కి. ఈ ఔపవిభక్తికాలు చేరని నూయి-ని వంటి రూపాలుకూడా విరళంగా కనిపిస్తాయి. ఈ ఆరురకాల నిర్మాణాలూ ఉన్న ప్రాతిపదికలే షష్ఠీవిభక్త్యంతాలుగా, విశేషణాలుగా, ఉపయోగపడేవి.

ద్వితీయావిభక్తిప్రత్యాయాలు '-ϕ,ని,ను,మ్,నిం,ము' అనే సపదాంశాలు. ఉదా. దేని-ϕ, దీని-న్, కన్న్యళ-ను, రడ్డి-ని, నాణ్టి-ం, చోఱ-నిం, తమ్-ము. చివరిది వర్ణసమీకరణంలో నకారం మకారంగా మారినందువల్ల ఏర్పడ్డరూపం.

'-న,ం'లు తృతీయావిభక్తిని సూచించే సపదాంశాలు. సప్తమీప్రత్య యంతో వీటికి శాబ్దికంగా ఆర్థికంగా పోలికవుంది. నకారం తృతీయాప్రత్య యంగా క్రీ.శ. 9/10 శతాబ్దినుంచి మాత్రమే వాడుకలోకి వచ్చిందిగాని 11వ శతాబ్ది వరకూ దీనికి అంతప్రాచుర్యంగాని, నియతోపయోగం గాని, కనిపించవు. ఉదా. పరాక్రమంబున-న్, అంగంబున-ం. 'చేత,చేతం,తోడ, తోడం,తోఁ‌బన్,తోన్,తో' అనే అనుబంధాలను ఉపయోగించి తృతీయా విభక్త్యర్థాన్ని సూచించేవారు. ఉదా. బోళ-చేత, వైదుంబుళ-చేతం, చోడుళ-తోడ, మెచ్చు-తోడం, నలరామనిభు-తోఁబన్, మణ్డ-తోన్, పదువ-తో. వీటిలోని 'తోఁబన్' అనేది 'తోడ'కు పూర్వరూపం; 'తో,తోన్' లు పర్యాయరూపాలు. ఇవి సహార్థబోధకాలు. 'చే(త)ం' అనేది కర్తృ బోధకం.

చతుర్థీవిభక్తిని 'క్,కి(న్),కు(న్),కూ' అనే పదాంశంతోను, 'పొంట్టె' అనే అనుబంధంతోనూ సూచించే వారు. ఇది షష్ఠీప్రత్యయమని సంప్రదాయ వ్యాకరణాలు భావించినా ఆఅర్థంలో ప్రయోగమే దొరకలేదు. ఉదా. వసన్తీశ్వరంబున-క్, దీని-కి, ఊని-కిన్, చేను-కు, మహారాజులా-కున్, ఒజ్జల-కూ, పరోపకారంబు-పొంట్టె, చెఱువు-కు, చేను-కు మొదలైనచోట్ల కావ్యభాషలోలాగా కుప్రత్యయానికి ముందు నగాగమం లేకపోవటం విశేషం. ఉదంతాల మీద '-కు(న్)', ఇదంతాలమీద '-కి(న్), పరిపూరక ప్రవృత్తిలో వచ్చేవి. '-కిన్,-కున్'లలోని నకారం ద్వితీయాప్రత్యయ ప్రతి రూపమని జూల్ బ్లాక్ విశ్వాసం [25] ఆయనదృష్టిలో ద్వితీయా-చతుర్థీ విభక్తులు మూలద్రావిడంలో ఒకటిగానే ఉండేవి చతుర్థీ-పంచమ్యనుబంధ మైన 'పొంట్టె' నన్నయకు తరవాతి కావ్యభాషలో కూడా బహువిరళంగానే ఉండేది.

పంచమ్యర్థకాలుగా 'కడ,పై,మిన్ద/మీన్ద(>మీద)' అనే అను బంధాలు మాత్రమే శాసనభాషలో కనిపిస్తాయి. ఉదా. భూపాదిత్యుల-కడాన్, భూసతి-పై, మహి-మిన్ద, గుడి-మీన్ద్-ఇ. ఈ శాసనాల్లోనే 'పై/ పయ్' స్వతంత్రశబ్దంగా కూడా ప్రయుక్తమయింది. ఉదా పై లేచిసేన, పయ్యారల.

---

25. Jules Bloch, Grammatical structure of Dravidian Languages, pp. 20-21.

షష్ఠీవిభక్తిసూచకంగా ప్రత్యేకవిభక్తిప్రత్యయంగాని అనుబంధంగాని శాసనభాషలో దొరకలేదు. ద్వితీయాదివిభక్త్యంగమే షష్ఠీసూచకంగా ఉండేది.

సప్తమ్యర్థంలో 'ϕ, అ(ం), అన్,న' అనే సపదాంశాలు, 'అందు, ఒళన,లో(ం),లోన, లోపలి, ళోన' అనే అనుబంధాలు, లభిస్తున్నాయి. ఉదా. సూరగతి-ϕ, తిర్పలూర్-అ, పణ్ట్-అన్, బెజవాడ్-అం, అన్వయం బు-న, (హలంత ప్రాతిపదికమీద అజాదిప్రత్యయాలూ, అజంతప్రాతిపదికమీద హలాదిప్రత్యయాలూ, పర్యాయప్రవృత్తిలో ఉన్నాయన్నమాట); ఊఢ్-అందు, రాజుల్-ఒళన, ఆజి-లోం, భూమి-లోన, డొంక-లోపలి, కయ్యంబు-ళోన. పై వాటిలోని 'ఒళన,ళోన,లోన' ఉత్తరోత్తరం అర్వాచీనమైనవి. మూలద్రావిడంలోని *ఉళ్/*ఒళ్ ధాతురూపం క్రీ.శ. 7వ శతాబ్దిదాకా తెలుగులో నిలిచివుండటం విశేషమే. 'ఉల్లోపు, ఉల్లాయం' వంటి మాండలిక శబ్దాల్లో నేటికీ ఈ ప్రాచీనధాతువు వాడుకలో ఉంది. ఈ శాసనాల్లోనే 'లోపు' స్వతంత్రశబ్దంగా (క్రీ.శ. 11వ శతాబ్దిలో) ప్రయుక్తమయింది. ఉదా. పల్లికి లోపైన ఇల్లకు (A164 14:1090-91), వెదరు లోపుగా యిల్లు పట్టు (A152.11:1082), బోయుణ్డును లోపైన యావ్వూరు బోల (A126.12:1047), వెలకుం గొని విడిచిన యిల్లు లోపుగా (A164.13:1090-91). 'డాపల, వెలుపల' శబ్దాలతో 'లోపల'శబ్దాన్ని పోల్చినప్పుడు '*-పల' అన్నభాగం ప్రత్యయమేమో అనిపిస్తుంది.

నిర్మాణక్రమాన్నిబట్టి సర్వనామాలనూ విశేష్యాలనూ ఒక్కటిగానే భావించాలి ఇది ముఖ్యంగా మూడు రకాలు. లింగవచనసూచకాలు గల నిర్దేశసర్వనామాలు మొదటిరకం. లింగబోధలేని ఆత్మార్థక, పురుషవాచక సర్వనామాలు రెండు, మూడు రకాలవి. ప్రశ్నవాచక సర్వనామాలూ 'అట్లు' మొదలైన అవ్యయాలూ మొదటిరకానికి చెందినవే. అ,ఇ, అనే ప్రాతిపదికలనుంచి ఏర్పడ్డ నిర్దేశసర్వనామాలు కొన్ని మాత్రమే శాసనభాషలో దొరుకుతున్నాయి. ఉదా. (i) మహన్మహతీవాచకాలు: ఏక. వాన్డు,వాణ్డు; బహు.వా : ఏక. వాని; బహు.వారల,వారి; ఏక.అతణ్డ్,అతని; ఏక. వీని, వీన్టి; బహు.వీర్, వీరల, వీరి. (ii) అమహద్వాచకాలు: ఏక. (ఇచ్చిన్)అది, దాని , ఇది, దీని, దేని; (iii) అవ్యయాదులు: ఇన్టు, ఇన్దు, ఇన్దుల; ఇన్దాలు, ఇన్దొలు

'వాడు, వానికి' మొదలైన నిర్దేశక సర్వనామాల విషయంలో ఎ. మాస్టర్ 'అవడు,అవనికి' అని వ్యాకరించాలని ఏవో కొన్ని ప్రామాదికలేఖనాలను పురస్కరించుకొని వాదించాడు.[26] 'వాన్డు' బహువచనరూపమని, 'వారు' శబ్దానికి రూపాంతరమని, దానికి ఏకవచనరూపం 'వాణ్డు' అని జి జె. సోమయాజిగారు భావించారు.[27] ఒకటి రెండు శాసనప్రయోగాలను పరిశీలించినా 'వాన్డు'లోని శకటరేఫ బహువచనప్రత్యయంకాదని క్రియాన్వయాన్నిబట్టి స్పష్టమవుతుంది. ఉదా: లేని ఒచ్చినవాన్డు పఞ్చమహాపాతకున్డకున్ (A8.3_4:600-25), వచ్చినవాన్డు పఞ్చమహాపాతకు అగు(A9.7-8:800-25), మొదలైన వాక్యాల్లో 'వాన్డు' బహువచనమే అయితే క్రియ 'అగుదురు' అని ఉండాలి. అదేకాలంలోని ఒచువారు కళరేని (A19.12-13:675) మొదలైన వాక్యాలు 'వారు' బహువచనశబ్ద మనటానికి సాక్ష్యాలు. వీన్డిశబ్దం నేటి 'వీడు'కి పూర్వరూపం. మాధ్యమికరూపం '*వీణ్డి'అని ఉంటుంది. '*ఇదని' అనే పూర్వరూపంనుంచి ఏర్పడ్డ దీని, దేని అనే రెండు రూపాల్లో రెండోదే సాధారణరూపమయినా, 'ఏఎని' నుంచి ఏర్పడ్డ దేనితో సమానరూపకత్వాన్ని పరిహరించేందుకు వాడుకనుంచి తొలిగిపోయింది; వాడుకలో ఉన్నంతకాలం దక్షిణాంధ్రప్రాంతంలో మాండలికంగా వాడుకలో ఉండేది. నేటి 'ఇందరు' శబ్దానికి పూర్వరూపాలైన ఇన్దోఱు, ఇన్దూఱు ల్లోని '-దోఱు' ఒకప్పుడు 'వ్యక్తులు' అనే అర్థంగల ప్రత్యేకశబ్దమేమోనని కొండభాషలోని 'డోఱు' వంటి మాటలవల్ల అనిపిస్తుంది. వాణ్డుశబ్దంకన్నా గౌరవాధిక్యసూచకంగా ఆతణ్డ్శబ్దం ప్రయుక్తమయింది.

ప్రశ్నవాచకసర్వనామాల్లో రెంటికి మాత్రమే శాసనప్రయోగాలు దొరికేయి. ఉదా. (i) మహద్వాచకం: ఏక. ఎవ్వణ్డ్, ఎవ్వాండ్; బహు. ఏవ్వర్; (ii) అమహద్బహువచనం: ఎవ్వి.

పురుషబోధకసర్వనామాల్లో ఉత్తమ, మధ్యమ పురుషైక వచనాలకు మాత్రమే ఉదాహరణలు లభిస్తున్నాయి. ఉదా. (i) ఉత్తమపురుష: ఏ, నే, నాకు; (ii) మధ్యమపురుష: నీవు, నీ.

ఆత్మార్థక సర్వనామరూపాలు తాన్, తారు, తన, తమ్మ్ర అనేవి మాత్రమే దొరుకుతున్నాయి '*తమ-ను' అనేది వర్ణసమీకరణం చెంది తమ్మ్రగా మారటం క్రీ.శ. 6వ శతాబ్దికే జరిగింది.

26. A. Master, BSO(A)S 12.346.

27. గంటి జోగిసోమయాజిగారు, ఆంధ్రభాషావికాసము (1968) పే. 374-376.

పురుషబోధకప్రత్యయాలు నామధాతువుకు చేరి సార్వనామికవిశేష్యాలేర్పడటం ద్రావిడభాషల్లో ఒక ప్రత్యేకత[28]. కొన్ని సమయాల్లో ఈ శబ్దాలకు (నామ) విభక్తి ప్రత్యయాలు చేరుతాయి. పురుషబోధకప్రత్యయాలు చేరిన క్రియాపదాలు కాలబోధకాలుగా ఉంటాయి గాని ఈశబ్దాల్లో అటువంటి స్ఫురణలేదు. శాసనభాషలో రెండురకాల సార్వనామిక విశేష్యాలున్నాయి. ఉదా. (i) నామవాచకం + మధ్యమపురుషైకవచన సార్వనామికప్రత్యయం: చెలి-వి, ప్రాణసమానుణ్డ్-అవ్-; (ii) సర్వనామం + నిర్దేశ సర్వనామప్రత్యయం: వాన్-ఇద్-అ

సంఖ్యావాచకశబ్దాలుకూడా నిర్మాణక్రమంలో విశేష్యాలవంటివే. ఇవి ప్రాథమిక సంఖ్యావాచకాలని, సార్వనామిక విశేషణాలని, రెండు రకాలు. ప్రాథమికసంఖ్యావాచకాలకు 'అగు' ధాతురూపాలను చేర్చి, అస్వతంత్రసంఖ్యావాచక విశేషణ ప్రాతిపదికకు లింగవచనబోధకప్రత్యయాలను చేర్చి, రెండు విధాలుగా సార్వనామికవిశేషణాలను నిర్మించవచ్చు. విశేషణ రూపాలు ఏర్పడేటప్పుడు కొన్ని సమయాల్లో సంఖ్యావాచకసర్వనామధాతుగతదీర్ఘం హ్రస్వమవుతుంటుంది. శాసనభాషలోని (i) ప్రాథమిక సంఖ్యావాచకాలకు, (ii) సార్వనామికవిశేషణాలకు, (iii) పురుషబోధక సంఖ్యావాచకాలకు, సంఖ్యాక్రమంలో కొన్ని ఉదాహరణలు: (i) ఒకొటి, వకొట్టి; ఒకాడు, ఒణ్డు; ఒరుల్-వీటిలో రెండోది '*ఒకణ్డు' అనే అర్థంలో ప్రయుక్తం. (2) రెణ్డు, రెంటికి; ఇర-వది, ఇరు-పలుయది ఏను, ఇన్-మడి, ఇమ్-మడి; ఇద్-దలు, ఇరు-వురు, ఇరు-వణ్డ్రికు. విశేషణార్థంలో 'రెండు'కు 'ఇర, ఇరు, ఇను' అనే రూపాంతరా లున్నాయి. మీది హల్లుతో కలిసినప్పుడు వర్ణసమీకరణంవల్ల 'ఇద్, ఇమ్' అనే రూపాంతరాలు ఏర్పడ్డాయి. (3) మూన్ట్, మూణ్డు, మూను, మూడ్, మూణ్టికి; ము-న్నూరు, మూ-నూర; ము-న్నూఱ్వ్వఱు. విశేషణరూపాల్లో ధాతుగతదీర్ఘం మీది హల్లు ద్విరుక్తమయితే హ్రస్వమవుతుంది అద్విరుక్తమైతే మారదు. ఇది నిత్యవిధి. (4) నాల్కు, నాలుగు, నాల్_ఉను; నల్-తుముడ్లు; నల్-వురు. (5) ఏను; ఏం-భది, ఏ-నది. (6) ఆఱు; అర-వాద్యది, అఱు-వది; ఆరు-వురు. (7) ఏడు, ఏఱు. విశేషణరూపాదులు దొరకలేదు (8) ఎణుంబోది, ఎణ్బొది, ఎనుబోది, ఎణ్మ, ఎన్మిది; ఎనమ్-అణ్డకును. 'ఎనిమిది, తొమ్మిది' శబ్దాలవ్యుత్పత్తి అస్పష్టం. ణకారయుతరూపాలు ప్రాచీనాలు; నకారయుతాలు అర్వాచీ

28. Jules Bloch, op. cit., pp. 37-47, esp. 43.

ప్రాతిపదికకు 'కా' అనే అసంపూర్ణ క్రియారూపాలు చేరి ఏర్పడ్డవి. ఇవి అసంఖ్యాకాలు (2) సర్వనామాలుగా భావించబడేవి. ఉదా. ఇఱ (=ఇట్ల), అట్లు, ఏమి, ఏవ్ (=ఏం). (3) అవ్యయప్రయోగంగల స్వతంత్రశబ్దాలు ఉదా అర్థిన్, తొల్లి, నెగి, పరువడి, పిదప, పోలె, మఱి, మిణ్ణక. వీటిలో చివరిది 'మిణ్ణు' అనే క్రియకు వ్యతిరేకార్థక విశేషణరూపం.

సామాన్య, సంకీర్ణ, సమస్తక్రియలని క్రియలు మూడు విధాలు ఏక ధాతుకమైన 'అగు' వంటివి సామాన్యక్రియలు. ఇవన్నీ దేశ్యాలే నామ ప్రాతిపదిక మీద క్రియాకారక ప్రత్యయం చేరి ఏర్పడ్డవి సంకీర్ణక్రియలు ఇవి దేశ్యాల్లో, ఎరువుమాటల్లోనూ ఉన్నాయి. ఉదా. (i) దేశ్యాల్లో: కట్ట్-ఇఞ్చ్-, ముట్చ్-ఇల్-; (ii) ఎరువుమాటల్లో: అనుభవ్-ఇంచు, ప్రసస్త్-ఇల్ల్-. సమస్తక్రియలన్నీ దేశ్యాలే ఇవి రెండు రకాలు. (1) క్రియాప్రాతిపదికమీద మరో క్రియాపదాంశం చేరి ప్రత్యేకార్థాలిచ్చేవి. ఉదా. (i) వర్తమానార్థకం: ఏలుచ్-ఉన్టి; (ii) భవిష్యదర్థకం: నడపం-గల; (iii) ఆశ్చార్థకం: అటిసి-కొన్న; (iv) అనుజ్ఞార్థకం: మణం-జనదు; (v) అధికార్థకం: రా-దెంచు; (vi) కర్మణ్యర్థకం: కట్ట-బడిన; (vii) నిశ్చయార్థకం: రక్షిమ్పను-వలయున్. (2) అస్వతంత్రనామధాతువు మీద అనుబంధక్రియ చేరి ఏర్పడ్డవి ఉదా చే-కొని. ఈ సమస్తక్రియలు క్రీ శ. 8వ శతాబ్దంనుంచీ విరళంగా దొరుకుతున్నాయి.

అకర్మకక్రియాధాతువు మీద '-చు' ప్రత్యయంగాని, '-ఇంచు' ప్రత్యయంగాని చేరి సకర్మకక్రియలు ఏర్పడేవి. అకర్మకధాత్వంతంలోని '-చు' సకర్మకక్రియగా మారేటప్పుడు '-వు'గా మారుతుంది. ఉదా. (i) అ. క్రి. ధా +-చు: చెఱి-చిన. ఈమార్పు జరిగేటప్పుడు ధాతుగతడకారం అకారంగా మారేది ఇది క్రీ. శ. 8వ శతాబ్దినుంచీ కనిపిస్తున్నది (ii) అ. క్రి. ధా. +-ఇన్చు; రా-వ్-ఇంచి (iii) అ. క్రి. ధా -చు > -వు: చమ్-వ్-ఇన. ఈమార్పు జరిగేటప్పుడు ధాతుగత చకారానికి అనునాసికవర్ణం ఆదేశమవుతుంది

